గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 182, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, గురువారం - 08- ఆగష్టు - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మా అమ్మ ఆశ్రయంపై అమెరికాతో ఎలాంటి చర్చలు జరపలేదు


2

- షేక్ హసీనాకు అమెరికా వీసా రద్దు చేసిందని ప్రచారం
- తొలుత చేరుకున్న దేశాన్నే ఆశ్రయం అడగాలన్న బ్రిటన్
- తన తల్లి అమెరికా, బ్రిటన్ దేశాలను ఆశ్రయమే అడగలేదన్న సాజిద్ వాజెద్
- అమెరికా, బ్రిటన్ దేశాలు స్పందించలేదనే వార్తల్లో నిజం లేదని వ్యాఖ్య

## పాఠ్యపుస్తకాల్లో ప్రవేశికను తొలగించడం సరికాదు..


2

ఢిల్లీ : పలు ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల నుంచి రాజ్యాంగ ప్రవేశికను తొలగించడం సరికాదని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ఈ అంశాన్ని బుధవారం రాజ్యసభలో లేవనెత్తింది. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ..భారత రాజ్యాం గానికి ఆత్మ, పునాది అయిన ప్రవేశికను మిగతా..2లో

## అనర్హత వేటు తర్వాత ఆసుపత్రి పాలైన వినేశ్ ఫోగాట్

- డీహైడ్రేషన్ కారణంగా ఆమెకు అనారోగ్యం
- బరువును తగ్గించుకునేందుకు రాత్రంతా నిద్రపోకుండా కసరత్తులు
- దీని కారణంగానే వినేశ్ ఇప్పుడు డీహైడ్రేషన్‌కు గురైనట్లు క్రీడా వర్గాల సమాచారం
- ఒలింపిక్ గ్రామంలోని ఓ పాలిక్లినిక్ లో చికిత్స


2

## భారత్‌లో కూడా బంగ్లా తరహా హింసాత్మక నిరసనలు జరగొచ్చు



- నిరసనకారుల ఆందోళనలతో అట్టుడుకుతున్న బంగ్లాదేశ్
- ఈ నేపథ్యంలో సల్మాన్ ఖుర్షీద్ తాజాగా సంచలన వ్యాఖ్యలు
- భారత్‌లో పైకి అంతా బాగానే కనిపిస్తున్నా బంగ్లా మాదిరి హింసాత్మక ఆందోళనలు జరగొచ్చని హెచ్చరిక
- షాహీన్ బాగ్‌లో జరిగిన నిరసనలు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని వ్యాఖ్య

# ఆట మొదలెట్టిన కేసీఆర్.. షాక్ లో రేవంత్..!

- మోడీ పైన నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ తాజా పరిణామాల నేపథ్యంలో బిజెపితో దోస్తానకు సిద్ధమైందని పెద్దఎత్తున ప్రచారం

2లో

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను టార్గెట్ చేయడం కోసం బిఆర్ఎస్

- బెయిల్ పిటిషన్ ను ఉపసంహరించుకున్నట్టు సమాచారం
- డీల్ కుదుర్చుకుంటారా లేక పార్టీని బిజెపిలో విలీనం చేస్తారా అనేది తెలియాల్సి ఉంది
- బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తే బిఆర్ఎస్ పార్టీలోని రాజ్యసభ సభ్యులు నలుగురితో కలిపి ఎన్డీఏ కూటమి బలం 118
- కవిత డిఫాల్ట్





హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఊహించని రాజకీయ పరిణామాలు జరగబోతున్నాయని ఆసక్తికర చర్చ జరుగుతుంది. తెలంగాణాను పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపైన, ప్రధాని మోడీ పైన నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ తాజా పరిణామాల నేపథ్యంలో బిజెపితో దోస్తానకు సిద్ధమైందని పెద్దఎత్తున ప్రచారం జరుగుతుంది. ఈ ఊహాగానాలకు బలాన్ని చేకూరుస్తూ గత నాలుగు రోజులుగా మిగతా..2లో

## ఇసుక మాఫియాకు సెల్యూట్, అధికారులకు ఫ్యాంట్ తడిచిపోయింది, లిస్ట్ రెడీ


2

- వైసీపీ ప్రభుత్వం లో ఇసుక వ్యాపారం చేసిన వైసీపీ కార్యకర్తలపై టీడీపీ నాయకులు ఫోకస్
- గతంలో ఇసుక అక్రమాలకు సహకరించిన ప్రభుత్వ అధికారులకు సైతం ఇప్పుడు దడ మొదలైంది
- ఇసుక రీచ్ పాయింట్లు అడ్డాగా చేసుకున్న వైసీపీ నాయకులు చెలరేగి పోయారని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పదేపదే ఆరోపించారు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ అధికారులు వైసీపీ ప్రభుత్వం మిగతా..2లో

## భద్రతను కుదించారంటూ జగన్ వేసిన పిటిషన్‌పై విచారణ


2

- బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా పని చేయడం లేదని కోర్టుకు తెలిపిన జగన్
- జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను కొనసాగించాలని విజ్ఞప్తి
- విచారణను వాయిదా వేసిన కోర్టు

# జగన్ ఎందుకింత బేలగా ?

## వైఎస్ జగన్ అంటేనే డేరింగ్ అండ్ డేషింగ్


- జగన్ కి ఏమైంది అని టీడీపీ తాజాగా ట్వీట్ చేసింది
- ఫోకస్ పెట్టి జగన్ వైసీపీని పునర్ నిర్మించుకుని రావాల్సి ఉంది
- క్యాడర్ లోనూ ఒకింత నైరాశ్యం కలుగుతోంది
- జగన్ కి జనంలో ఏమైనా సానుభూతి ఈ విషయంలో వస్తుందన్నది లేకుండా పోతోంది



అమరావతి : వైఎస్ జగన్ అంటేనే డేరింగ్ అండ్ డేషింగ్. అలాంటి జగన్ ఇపుడు ఎందుకో పదే పదే టీడీపీ వారి ట్రోలింగులకు గురి అవుతున్నారు. జగన్ కి ఏమైంది అని టీడీపీ తాజాగా ట్వీట్ చేసింది. ప్రతిపక్ష హోదా

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత...

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ క్యాబినెట్ సమావేశం
- సమావేశం అనంతరం మీడియాకు వివరాలు తెలిపిన మంత్రి పార్థసారథి
- ఏపీలో సంతానోత్పత్తి రేటుపై క్యాబినెట్ లో చర్చించామని వెల్లడి
- రీసర్వేపై నోట్ సమర్పించిన రెవెన్యూ శాఖ



అమరావతి : ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర క్యాబినెట్ సమావేశం జరిగింది. రాష్ట్ర సచివాలయంలో క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి



వివరాలు 2లో..

# మరో ఎన్నికల హామీకి ఏపీ మంత్రివర్గం ఆమోదం..!!

- ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీకి అమోద ముద్ర
- వచ్చే అసెంబ్లీ సమావేటశంలో ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధనను తప్పిస్తూ బిల్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది
- గత ప్రభుత్వం దోపిడీకే ఎక్సైజ్ పాలసీ రూపొందించినట్టు కేబినెట్ అభిప్రాయపడింది
- రీ-సర్వే ప్రక్రియను అబయెన్సులో పెట్ నిర్ణట్టాలని కెబినెయించింది
- ప్రభుత్వ ముద్రతో పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిసైడ్

కొత్త పాలసీ ప్రకటనక మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మాజీ సీఎం భూమల సర్వే..రాళ్ల పై ఫొటోల అంశం పైన చర్చించారు. వాటి స్థానంలో ప్రభుత్వ ముద్రతో పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. మావోయిస్టుల పై నిషేధం పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయించింది.

అమరావతి: ఏపీ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీకి అమోద ముద్ర వేసింది. వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో జరిగిన అవినీతి గురించి మంత్రివర్గంలో చర్చించారు. కొత్త పాలసీ ప్రకటనక మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మాజీ సీఎం భూమల సర్వే..రాళ్ల పై ఫొటోల అంశం పైన చర్చించారు. మిగతా..2లో

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం...


2

- సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో చెప్పిన అంశాలు ఆశ్చర్యకరం
- జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ప్రారంభించాలని సీబీఐకి కోర్టుకు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ
- పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ
- "ట్రయల్ కోర్టులు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఏంటో తెలుసుకుంటాయి

ఢిల్లీ: ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసులో కీలక

## తెలంగాణ డ్రైవర్లూ... ఏపీ వారిపై కాస్త మానవత్వం చూపండి


2

- హైదరాబాద్‌లో తెలంగాణ క్యాబ్ డ్రైవర్లు అడ్డుకుంటున్నారని ఏపీ డ్రైవర్ల ఫిర్యాదు
- అమరావతి పనులు ప్రారంభం కాగానే ఉపాధి మెరుగుపడుతుందన్న పవన్ కల్యాణ్
- అప్పటి వరకు కాస్త ఓపిక పట్టాలని, ఏపీ డ్రైవర్లపై మానవతా దృక్పథంతో ఉండాలని విజ్ఞప్తి

అమరావతి: తెలంగాణ డ్రైవర్లూ... ఏపీ వారిపై మానవత్వం చూపండని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
గురువారం - 08 - ఆగష్టు - 2024

## జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం...

మొదటి పేజి తరువాయి

అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ప్రారంభించాలని సీబీఐకి కోర్టుకు సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. వీలైనంత త్వరగా విచారణ పూర్తి కావాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఇప్పటికే తగిన ఆదేశాలు ఇచ్చామని జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం గుర్తుచేసింది. ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎంపీ రఘురామకృష్ణ రాజు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. తదుపరి విచారణను నవంబర్ నెలకు సుప్రీంకోర్ట్ వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై రెండుసార్లు ధర్మాసనం విచారణ జరిపింది. ఉదయం, మధ్యాహ్నం భోజనం విరామ అనంతరం విచారణ జరిపింది. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లోని అంశాలు షాకింగ్‌గా అనిపిస్తున్నాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. సీబీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో చెప్పిన అంశాలు ఆశ్చర్యకరమని అన్నారు. కేసులు ట్రయల్ ప్రారంభం కాకుండా... ఇన్ని కేసులు ఎలా ఫైల్ చేశారని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. ఆరుగురు జడ్జిలు మారిపోయారు, రిటైర్ అయ్యారని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన జస్టిస్ సంజీవ్ ఖన్నా.. కోర్టులో వచ్చిన ఆదేశాలు తప్పు అని, ఇంకో కోర్టులో ఇచ్చిన ఉత్తర్వులు తప్పు అంటూ కాలయాపన చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. కోర్టుల ఉత్తర్వులు తప్పు అంటూ చేస్తున్న వ్యవహారానికి ట్రయల్‌కి సంబంధం లేదని వ్యాఖ్యానించారు. డిశ్చార్జ్ పిటిషన్లు వేస్తున్నారని, సాధారణ కార్యకలాపాలకు ఇది అడ్డంకిగా మారుతోందని రఘురామ కృష్ణరాజు తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీంకోర్టులో తాము కూడా అనేక పిటిషన్లు విచారించి డిశ్చార్జ్ చేస్తున్నామని, ఎలాంటి అడ్డంకి తమకు రావడం లేదని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. కాగా జగన్ అక్రమాస్తుల కేసులో జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం ముందు విచారణకు అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు హాజరుకాలేదు. దీంతో ఇలాంటి కేసుల విచారణలో ఇప్పటికే సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ట్రయల్ జరుగుతుందని ధర్మాసనం పేర్కొంది. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు. "ట్రయల్ కోర్టులు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఏంటో తెలుసుకుంటాయి. సీబీఐకి కూడా అవే నిబంధనలు వర్తిస్తాయని ఇప్పటికే చెప్పాం. నవంబర్ 11 నుంచి ప్రారంభం అయ్యే వారంలో లిస్ట్ చేయాలి" అని న్యాయమూర్తి ఆదేశించారు. కాగా వైఎస్ జగన్ కేసుల విషయంలో పెద్ద సంఖ్యలో వాయిదాలు తీసుకుంటున్నారని రఘురామకృష్ణ రాజు చెబుతున్నారు. ఆయన ఎన్నో కేసుల్లో నిందితుడిగా ఉన్నారని, అలాంటి వ్యక్తి కేసుల్లో ఇంకా కదలిక రావడంలేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో కేసులను త్వరితగతిన విచారించాలంటూ ఆయన సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు.

## తెలంగాణ డ్రైవర్లూ...
## ఏపీ వారిపై కాస్త మానవత్వం చూపండి

మొదటి పేజి తరువాయి

ఉమ్మడి రాజధాని గడువు తీరగానే హైదరాబాద్‌లో ఉండకూడదంటూ తెలంగాణవారు అడ్డు కుంటు న్నట్లుగా తెలిసిందని, ఇది సరికాదన్నారు. ఇది రెండువేల కుటుంబాలకు సంబంధించిన అంశమన్నారు. ఏపీలో రాజధాని పనులు ప్రారంభం కాగానే ఇక్కడి డ్రైవర్లకు ఉపాధి మెరుగవుతుందని ఆకాంక్షించారు. అప్పటి వరకు సాటి ఏపీ డ్రైవర్లపై మానవతా దృక్పథంతో చూడాలని విజ్ఞప్తి చేశారు. పవన్ కల్యాణ్ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు తీసుకున్నారు. ఆలిండియా పర్మిట్‌తో తెలంగాణ తాత్కాలిక పర్మిట్ తీసుకొని క్యాబ్‌లు నడుపుతున్న

## అనర్హత వేటు తర్వాత
## ఆసుపత్రి పాలైన వినేశ్ ఫోగాట్

ఢిల్లీ: భారత స్టార్ అథ్లెట్ వినేశ్ ఫోగాట్ అస్వస్థతకు గురైంది. డీహైడ్రేషన్ కారణంగా ఆమె అనారోగ్యం బారిన పడింది. దాంతో వినేశ్‌ను పారిస్ ఒలింపిక్ గ్రామంలోని ఓ క్లినిక్ లో చేర్పించారు. ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారని సమాచారం. వినేశ్ ఇవాళ రాత్రి మహిళల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ 50 కిలోల విభాగంలో ఫైనల్స్ ఆడాల్సి ఉండగా, 100 గ్రాముల అధిక బరువు కారణంగా అనర్హత వేటు పడింది. నిన్న బౌట్ సమయంలో ఆమె తన బరువు నియంత్రణలోనే ఉంచుకొన్నట్లు తెలుస్తోంది. కానీ, మంగళవారం రాత్రికి వినేశ్ రెండు కిలోల అధిక బరువు ఉన్నారు. దీంతో జాగింగ్, సైక్లింగ్, స్కిప్పింగ్ వంటి బరువు తగ్గేందుకు దోహదపడే కసరత్తులు చేశారు. అంతేకాకుండా భోజనం కూడా తీసుకోకుండా, బరువును తగ్గించుకునేందుకు రాత్రంతా ఆమె నిద్రపోకుండా మేల్కొనే ఉన్నట్లు సమాచారం. దీని కారణంగానే వినేశ్ ఇప్పుడు డీహైడ్రేషన్‌కు గురైనట్లు క్రీడా వర్గాల సమాచారం. ఆమె ఒలింపిక్ గ్రామంలోని ఓ పాలిక్లినిక్ లో చికిత్స అందుకుంటున్నట్లు సమాచారం. ప్రస్తుతానికి ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. "కేవలం కొన్ని గ్రాముల బరువు పెరగడం వల్ల అనర్హత వేటు పడింది. దయచేసి వినేశ్ ఫోగాట్ ప్రైవసీకి భంగం కలగకుండా ప్రవర్తించాలని కోరుతున్నాం. ఇది అత్యంత బాధాకరం" అని భారత ఒలింపిక్ సంఘం వెల్లడించింది.

## మా అమ్మ ఆశ్రయంపై
## అమెరికాతో ఎలాంటి చర్చలు జరపలేదు

ఢిల్లీ: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అమెరికా ప్రభుత్వం వీసాను రద్దు చేసిందని జరిగిన ప్రచారంపై ఆమె తనయుడు సాజీబ్ వాజెద్ స్పందించారు. తన తల్లి ఏ దేశంలోనూ ఆశ్రయం కోరలేదని వెల్లడించారు. తన తల్లికి ఆశ్రయం ఇచ్చే విషయంలో అమెరికా, బ్రిటన్ స్పందించడం లేదనే వార్తల్లో ఎలాంటి నిజం లేదన్నారు. తన తల్లి ఆశ్రయానికి సంబంధించి మీడియాలో వివిధ కథనాలు వస్తున్నాయని, కానీ వాటిలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. తన తల్లి అసలు ఏ దేశం ఆశ్రయం కోరలేదు కాబట్టి అమెరికా, బ్రిటన్ దేశాలు స్పందించలేదని చెప్పడం సరికాదన్నారు. తన తల్లికి ఆశ్రయంపై అమెరికాతో ఎలాంటి చర్చలు జరగలేదన్నారు. ఇదిలావుంచితే, భారత్ నుంచి బ్రిటన్ వెళ్లి తాత్కాలిక ఆశ్రయం పొందాలని షేక్ హసీనా భావించారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో మరికొన్నిరోజులు ఆమె భారత్‌లోనే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. షేక్ హసీనా సోదరి రెహానా కూతురు తులిప్ సిద్దీఖ్ బ్రిటన్ పార్లమెంట్ సభ్యురాలు. రెహానాకు బ్రిటన్ పౌరసత్వం ఉంది. అందుకే షేక్ హసీనా యూకే వెళ్లాలని భావిస్తున్నారు. అయితే నిన్న బ్రిటన్ హోంమంత్రి మాట్లాడుతూ, శరణార్థిగా వచ్చే వారికి తమ చట్టాలు అంగీకరించవని, అంతర్జాతీయ రక్షణ కోరేవారు తొలుత చేరుకున్న దేశంలోనే ఆశ్రయం అడగాలని కీలక వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో షేక్ హసీనాకు అమెరికా వీసా రద్దు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో హసీనా తనయుడు స్పందించారు.

## భద్రతను కుదించారంటూ
## జగన్ వేసిన పిటిషన్‌పై విచారణ

అమరావతి : తనకు భద్రతను కుదించారంటూ ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ వేసిన పిటిషన్‌పై హైకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. ఈ పిటిషన్‌ను స్వీకరించిన న్యాయస్థానం విచారణ చే పట్టింది. జగన్‌కు భద్రత ఇవ్వడం లేదని, అలాగే బుల్లెట్ ప్రూఫ్ వాహనం కూడా పని చేయడం లేదని వైసీపీ అధినేత తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. జగన్‌కు సెక్యూరిటీని తగ్గించారని... జెడ్ ప్లస్ కేటగిరీ భద్ర తను కొనసాగించాలని కోరారు. ప్రముఖులకు భద్రత విషయంలో రాజీపడవద్దని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. జగన్ బుల్లెట్ ప్రూఫ్ వాహనంపై వివరాలు అడిగింది. అయితే జగన్‌కు ని బంధనల ప్రకారం భద్రతను ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. జామర్ ఏర్పాటుపై మధ్యాహ్నం లోపు స్పష్టత నివ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అనంతరం విచారణను మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేసింది.

## భారత్‌లో కూడా బంగ్లా తరహా
## హింసాత్మక నిరసనలు జరగొచ్చు



ఢిల్లీ : పొరుగు దేశం బంగ్లాదేశ్ నిరసనకారుల ఆందోళనలతో అట్టుడుకుతున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ సర్వీసులలో రిజర్వేషన్ కోటాకు వ్యతిరేకంగా జులైలో మొదలైన నిరసనలు హింసాత్మకంగా మారాయి. దీంతో భారీ మొత్తంలో ప్రాణనష్టంతో పాటు ఆ దేశ ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, దేశం నుంచి పారిపోయేలా చేశాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో కూడా బంగ్లాదేశ్ తరహా హింసాత్మక నిరసనలు జరగొచ్చని అన్నారు. మంగళవారం ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. భారత్‌లో పైకి అంతా బాగానే కనిపిస్తున్నా బంగ్లాదేశ్ మాదిరి హింసాత్మక, ప్రభుత్వ-వ్యతిరేక నిరసనలు జరిగే అస్కారం ఉందని హెచ్చరించారు. కశ్మీర్‌లోనూ, ఇక్కడా అంతా బాగానే ఉందనిపిస్తుందనీ, కానీ, క్షేత్రస్థాయిలో వేరే పరిస్థితులు దాగి ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. సీఏఏ-ఎన్ఆర్‌సీకి వ్యతిరేకంగా ఆగ్నేయ ఢిల్లీలోని షాహిన్ బాగ్‌లో జరిగిన అల్లర్లు దేశవ్యాప్తంగా ప్రభావం చూపాయని ఈ సందర్భంగా సల్మాన్ ఖుర్షీద్ గుర్తు చేశారు. మహిళలు నాయకత్వం వహించిన ఈ నిరసనలు దాదాపు 100 రోజుల పాటు కొనసాగాయన్నారు. ఈ నిరసనలు దేశవ్యాప్తంగా ప్రేరణగా నిలిచాయని చెప్పారు. అయితే, ఈ నిరసనల్లో పాల్గొన్న చాలా మంది ఇప్పటికీ జైల్లో ఉన్నందున ఆయన దీనిని విఫలమైన ఆందోళనగా పేర్కొన్నారు.

# మరో ఎన్నికల హామీకి ఏపీ మంత్రివర్గం ఆమోదం..!!

మొదటి పేజి తరువాయి



వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖలో జరిగిన అవినీతి గురించి మంత్రివర్గంలో చర్చించారు. కొత్త పాలసీ ప్రకటనక మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మాజీ సీఎం భూమల సర్వే..రాళ్ల పై ఫొటోల అంశం పైన చర్చించారు. వాటి స్థానంలో ప్రభుత్వ ముద్రతో పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. మావోయిస్టుల పై నిషేధం పొడిగిస్తూ కేబినెట్ నిర్ణయించింది.

ఆమోద ముద్ర

ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా స్థానిక సంస్థలు, సహకార సంఘాల్లో ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హత నిబంధనను తొలగించేందుకు కెబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధనను తప్పిస్తూ బిల్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక, గత ప్రభుత్వంలోని ఎక్సైజ్ అవతవకలపై కెబినెట్ భేటీలో చర్చ జరిగింది. 2014-19, 2019-24 ప్రభుత్వాల్లో ఎక్సైజ్ పాలసీలపై మంత్రివర్గం చర్చించింది.

కొత్త పాలసీ

గత ప్రభుత్వం దోపిడీకే ఎక్సైజ్ పాలసీ రూపొందించినట్టు కేబినెట్ అభిప్రాయపడింది. ప్రస్తుత ఎక్సైజ్ పాలసీని తప్పించి.. కొత్త ఎక్సైజ్ పాలసీ రూపొందించేందుకు కెబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎక్సైజ్ ప్రొక్యూర్మెంట్ పాలసీలో కూడా మార్పులు తేవాలని కెబినెట్ సూచన చేసింది. ఇక..మత్స్యకారులకు నష్టం చేకూర్చేలా గత ప్రభుత్వం ఇచ్చిన 217 జీవో రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వోయిస్టులపై నిషేధం పొడిగిస్తూ కెబినెట్లో నిర్ణయం ప్రకటించింది. భూమల సర్వే పేరుతో రాళ్ల పైన జగన్ బొమ్మ అంశం పైన మంత్రివర్గంలో సుదీర్ఘంగా చర్చ జరిగింది.

కొత్తగా పాసు పుస్తకాలు

సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించేందుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. రీ-సర్వే ప్రక్రియను అబయెన్సులో పెట్ నిర్ణట్టాలని కెబినెయించింది. తొలుత మాజీ సీఎం జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వే రాళ్లను ఏం చేయాలనే అంశంపై చర్చ సమయంలో పలువురు మంత్రులు జగన్ తీరు పైన ఆగ్రహం వ్యక్తం చేసారు. బొమ్మల పిచ్చితో నాటి సీఎం రూ. 700 కోట్లు తగలేశారన్న మంత్రులు వ్యాఖ్యానించారు. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరూ తొలగించడానికి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. రాజముద్ర ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీకి కెబినెట్ నిర్ణయం. రీ-సర్వే ప్రక్రియను అబయెన్సులో పెట్టాలని కెబినెట్ నిర్ణయం తీసుకుంది.

# జగన్ ఎందుకింత బేలగా ?

మొదటి పేజి తరువాయి



జగన్ కి ఏమైంది అని టీడీపీ తాజాగా ట్వీట్ చేసింది. ప్రతిపక్ష హోదా లేకపోయినా హోదా కావాలి అంటూ జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారని, ఇపుడు సీఎం కాకపోయినా సీఎం స్థాయి సెక్యూరిటీ కావాలని మరో పిటిషన్ వేశారని ఇంతకీ జగన్ కి ఏమైంది అంటూ టీడీపీ ట్వీట్ చేసింది. అది కాస్తా వైరల్ అయింది. నిజానికి ఈ రెండు విషయాల్లోనూ జగన్ కోర్టు తలుపులు తట్టడం వెనక ఆయన వ్యూహాలు ఏమైనా వైసీపీలోనూ చర్చ సాగుతోంది. క్యాడర్ లోనూ ఒకింత నైరాశ్యం కలుగుతోంది. జగన్ అన్న వ్యక్తి ఒకే ఒక్కరు. ఆయనే ఇంతటి పార్టీని నిర్మించి అధికారంలోకి తెచ్చారు. అలాంటి జగన్ మళ్లీ ఒక్కడిగా వెళ్ళి ప్రజల మద్దతు సాధించలేరా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. జగన్ ఈసారి ఎన్నికల్లో ఓటమికి ప్రధాన కారణం ప్రజల్తో పార్టీతో కనెక్షన్ కట్ అవడం. అలాగే పార్టీని పూర్తిగా పక్కన పడేయడం. ఈ విషయాలను ఆకలింపు చేసుకుని దాని మీద ఫోకస్ పెట్టి జగన్ వైసీపీని పునర్ నిర్మించుకుని రావాల్సి ఉందని అంటున్నారు. జగన్ అలా చేయకుండా ప్రతిపక్ష హోదా మీద న్యాయ పోరాటం చేయడం పట్ల పార్టీ లోపలా బయటా చర్చ సాగుతోంది. కోర్టులో ఏ విధంగా తీర్పు వచ్చినా కూడా జగన్ కు హోదా ఇవ్వాల్సింది అయితే స్పీకర్ అని ఆయన విచక్షణాధికారాల మేరకే అది లభిస్తుందని జగన్ కి తెలియదా అని అంటున్నారు. జనాల్లో ఈ అంశాన్ని పెట్టి రాజకీయంగా టీడీపీని బదనాం చేయాలని అనుకున్నా దాని కంటే ముందు జగన్ ని బదనాం చేసేందుకు టీడీపీ చూస్తోంది. ఆ పార్టీకి ఆ అవకాశం జగన్ ఇచ్చారు అని అంటున్నారు. హోదా లేకపోతే జగన్ అసెంబ్లీకి వెళ్లరా అని ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల కూడా ప్రశ్నించారు. ఇదే విషయం టీడీపీ కూడా ప్రశ్నిస్తోంది. దాంతో జగన్ కి జనంలో ఏమైనా సానుభూతి ఈ విషయంలో వస్తుందన్నది లేకుండా పోతోంది. అదే టైం లో జగన్ అసెంబ్లీకి వెళ్ళడం లేదు అన్నది జనానికి అర్ధం అవుతోంది. ఇక రెండవ విషయం తీసుకుంటే సెక్యూరిటీ. తనకు ప్రాణహాని ఉందని జగన్ కోర్టుకు వెళ్లారు. తనకు పూర్వపు భద్రతను పునరుద్ధరించాలని ఆయన కోరుతున్నారు. అయితే జగన్ కి సీఎం హోదాలో ఇచ్చిన భద్రత ఎలా ఇస్తామని టీడీపీ కూటమి అంటోంది. జగన్ కి అరవై మంది దాకా భద్రతతో సిబ్బంది ఉన్నారని బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఉందని ఇంతకంటే వేరేగా భద్రత ఏమి కావాలని నారా లోకేష్ ప్రశ్నిస్తున్నారు. అంతలా అభద్రతాభావం ఎందుకు జగన్ అని ఆయన నిలదీస్తున్నారు. జగన్ వైసీపీ అధినాయకుడు. అయిదేళ్ల పాటు సీఎం గా పనిచేసిన వారు. ఆయన ధైర్యంగా ఉంటేనే క్యాడర్ ధీర్యంగా ఉంటుంది. తనకే ప్రాణహాని ఉందని జగన్ చెప్పుకుంటే ఇక క్యాడర్ నైరాశ్యంలోకి వెళ్ళిపోతుంది. జగన్ సెక్యూరిటీ తగ్గించలేదు అని ప్రభుత్వం అంటోంది. అయితే ప్రాణ హాని ఉందని భావిస్తే మరింతగా పెంచుతారు. కోర్టులో విచారణ తరువాత ఏ రకంగా తీర్పు వస్తుందో చూడాలి. ఏది ఏమైనా జగన్ లేవనెత్తిన ఈ రెండు అంశాలూ ఆయన్ని జనంలో బలవంతుడిగా అయితే చూపించడం లేదు. పైగా ఆయన బేలగా ఉన్నారని చెప్పకనే చెబుతున్నట్లుగా ఉందని అంటున్నారు. జగన్ ప్రజా సమస్యల మీద కోర్టుకు వెళ్ళడం లేదని తన సొంతం గురించే వెళ్తున్నారు అని హోం మంత్రి వంగలపూర్యలూ వైసీపీనిడి అనిత చేస్తున్న విమ ఆలోచింపచేస్తున్నాయి. జగన్ వీటి మీద దృష్టి పెట్టకుండా వైసీపీని ఎలా పటిష్టం చేసుకోవాలి అన్న దాని మీదనే ఫోకస్ పెడితే బాగుంటుంది అని కూడా సూచనలు వస్తున్నాయి. అలాగే ఆయన అసెంబ్లీకి వెళ్ళి ప్రజా సమస్యల మీద ప్రభుత్వాన్ని నిలదీస్తే ఆ వచ్చే మైలేజ్ వేరే విధంగా ఉంటుందని కూడా అంటున్నారు.

# ఆట మొదలెట్టిన కేసీఆర్.. షాక్ లో రేవంత్..!

మొదటి పేజి తరువాయి

తెలంగాణను పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపైన, ప్రధాని మోడీ పైన నిప్పులు చెరిగిన బీఆర్ఎస్ తాజా పరిణామాల నేపథ్యంలో బిజెపితో దోస్తానకు సిద్ధమైందని పెద్దఎత్తున ప్రచారం జరుగుతుంది. ఈ ఊహగానాలకు బలాన్ని చేకూరుస్తూ గత నాలుగు రోజులుగా ఢిల్లీలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీష్ రావులు మకాం వేయటం ఆసక్తిగా మారింది.

కవిత డిఫాల్ట్ బెయిల్ ఉపసంహరణ అందుకేనా

ఢిల్లీ లిక్కర్ కుంభకోణం లో ఇరుక్కుని బయటకు రాలేక సతమతమవుతున్న కవితను బయటకు తీసుకురావడానికి న్యాయస్థానాల వేదికగా చాలా కాలంగా ఫైట్ చేస్తున్న విషయం తెలిసిందే. చివరకు సిబిఐ కేసులో డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ వేసినప్పటికీ, తాజాగా కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకోవడం కూడా రాజకీయ వర్గాలలో ఆసక్తికరంగా మారింది.

కవిత బెయిల్ కోసం కొత్త ప్లాన్

డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ కూడా కవితకు అనుకూలంగా వచ్చే అవకాశం లేని కారణంగా కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ను ఉపసంహరించుకున్నట్టు సమాచారం. బిజెపితో బిఆర్ఎస్ దోస్తానా ఫిక్స్ అయితే కవిత బయటకు వచ్చే అవకాశం ఉందని, ఈ క్రమంలోనే జరుగుతున్న తాజా పరిణామాలు కనిపిస్తున్నాయని భావిస్తున్నారు. కవిత బెయిల్ కోసం సుప్రీంకోర్టు మెట్లు ఎక్కనున్నట్టు సమాచారం.

బీఆర్ఎస్ బీజేపీలో విలీనం వార్తలు

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను టార్గెట్ చేయడం కోసం బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేసేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో హల్చల్ చేస్తున్నాయి. ఇదిలాఉంటే బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు, నేతలు వెళుతున్న క్రమంలో పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టులో ఫైట్ చేసేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ ఢిల్లీలో న్యాయనిపుణులతో సంప్రదింపులు జరుపుతున్న క్రమంలో కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీలోనే ఉన్నట్టు తెలుస్తుంది.

ఎన్డీయే సర్కార్ కు రాజ్యసభలో అవసరం

మరోవైపు బిజెపితో కలిసి ప్రయాణం చేయాలని కెసిఆర్ భావిస్తున్నట్టు, ఈ మేరకే బీఆర్ఎస్ తరపున దూతలుగా కేటీఆర్, హరీష్ రావు లను ఢిల్లీ పంపినట్టు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. బిజెపికి రాజ్యసభలో ఎంపీల సంఖ్య తక్కువగా ఉన్న నేపథ్యంలో, ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లులు రాజ్యసభలో ఆమోదం పొందాలంటే మ్యాజిక్ ఫిగర్ 121 సభ్యులు ఉండాల్సిన నేపథ్యంలో, ఎన్డీఏ కూటమికి 114 మాత్రమే ఉన్నారు.

బీఆర్ఎస్ తో దోస్తానాకు బీజేపీ కూడా సిద్ధం

బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తే బిఆర్ఎస్ పార్టీలోని రాజ్యసభ సభ్యులు నలుగురితో కలిపి ఎన్డీఏ కూటమి బలం 118 అవుతుంది. ఇక ఇండికూటమిలో లేని తటస్తులు కూటమికి మద్దతిస్తే మొత్తం 121 మంది సభ్యులతో రాజ్యసభలో ఎన్డీఏ కూటమి బిల్లును ఆమోదం పొందుతాయి. ఈ క్రమంలో బిఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయడానికి బిజెపి కూడా సిద్ధంగానే ఉన్నట్టు తెలుస్తుంది.

డీల్ కుదుర్చుకుంటారా? బిజెపిలో విలీనం చేస్తారా?

అయితే కేటీఆర్ హరీష్ రావు ప్రస్తుతం ఢిల్లీలో ఎన్డీఏ కూటమికి రాజ్యసభలో అవసరం ఉన్న నేపథ్యంలో డీల్ కుదుర్చుకుంటారా లేక పార్టీని బిజెపిలో విలీనం చేస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఈ రెండింటిలో ఏది జరిగినా తెలంగాణ రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ పై పోరుకు బిఆర్ఎస్ కు బలం దొరుకుతుంది కవితకు బెయిల్ వచ్చే అవకాశం ఉంటుందని, ఢిల్లీ మద్యం కుంభకోణం లో కవితకు ఉపశమనం దొరుకుతుందని భావిస్తున్నారు. ఏది ఏమైనా ఢిల్లీ కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో కీలక పరిణామం చోటు చేసుకోబోతుంది అన్నది మాత్రం వాస్తవం. ఢిల్లీ కేంద్రంగా ఆట మొదలెట్టిన కేసీఆర్ ప్లాన్ తో రేవంత్ రెడ్డి కి షాక్ తగిలేలా ఉంది.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత...

మొదటి పేజి తరువాయి

మీడియాకు వివరాలు తెలిపారు. రాష్ట్రంలోని మత్స్యకారుల జీవనప్రమాణాలు మెరుగుపడాలన్న ఉద్దేశంతో చెరువులను నామమాత్రపు లీజుతో మత్స్యకార సహకార సొసైటీలకు కేటాయించేవారని, కానీ గత ప్రభుత్వం నెల్లూరు జిల్లాలో 25,360 హెక్టార్లలో చేపల చెరువులను బహిరంగ వేలానికి అనుమతి ఇస్తూ రెండు జీవోలు తీసుకువచ్చారని ఆరోపించారు. తద్వారా పేద మత్స్యకారులకు తీవ్ర నష్టం కలుగజేసిందని అన్నారు. దీనిపై మత్స్యకార సంఘాలు, ప్రజా సంఘాలు కోర్టులకు కూడా వెళ్లాయని తెలిపారు. ఇప్పుడు ఆ రెండు జీవోలను రద్దు చేయాలని క్యాబినెట్ భేటీలో నిర్ణయించామని, గతంలో ఉన్న మాదిరే మత్స్యకార సహకార సొసైటీలకు నామమాత్రపు లీజుతో కేటాయిస్తామని మంత్రి పార్థసారథి వివరించారు. ఇక, దేశంలో సంతాన సాఫల్య రేటు తగ్గిపోతోందని చాలా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని, ప్రపంచ గణాంకాలను, జాతీయ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటే ఏపీలో సంతాన సామర్థ్య రేటు తక్కువగా ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. "జాతీయ స్థాయిలో సంతానోత్పత్తి సామర్థ్య రేటు 2.1 గా ఉంటే, అది ఏపీలో 1.5గా ఉంది. ఈ పరిస్థితుల్లో జనాభా నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఏపీలో యువ జనాభా తగ్గిపోయే ప్రమాదం నెలకొంది. ఈ సమస్య అంతర్జాతీయంగా కూడా ఉంది. కొన్ని దేశాలు వయోవృద్ధులతో నిండిపోయి ఓల్డ్ ఏజ్ హోమ్స్ గా మారిపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు తగ్గిపోతోందన్న గణాంకాలను కూడా నేటి క్యాబినెట్ సమావేశంలో చర్చించాం. దీనిపై విస్తృతస్థాయిలో చర్చించాల్సిన అవసరం ఉందని గుర్తించాం. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ సంతానం కలిగి ఉన్న వారు మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనరాదని గతంలో చేసిన చట్ట సవరణల రద్దుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో కూడా ఇటువంటి నిబంధనే ఉంది. దీన్ని కూడా ఎత్తివేసేందుకు నిర్ణయించాం" అని వివరించారు. నేటి క్యాబినెట్ సమావేశంలో భూముల రీసర్వేపై రెవెన్యూ శాఖ నోట్ సమర్పించింది. రీ సర్వే వల్ల ఉత్పన్నమైన వివాదాలపై మంత్రివర్గం చర్చించింది. జగన్ బొమ్మ, పేరు ఉన్న సర్వే రాళ్లను ఏం చేయాలనే అంశంపై చర్చించారు. సర్వే రాళ్లపై జగన్ బొమ్మ, పేరు తొలగించాలని మంత్రులు సూచించారు. బొమ్మల పిచ్చితో గత ముఖ్యమంత్రి రూ.700 కోట్లు దుబారా చేశారని మంత్రులు విమర్శించారు. రీసర్వేతో భూ యజమానుల్లో ఆందోళనలు పెరిగి, గ్రామాల్లో వివాదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. ఇక, జగన్ బొమ్మతో ఉన్న పట్టాదార్ పాస్ బుక్‌లను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. మావోయిస్టుల అంశంపైనా క్యాబినెట్ చర్చించింది. మావోయిస్టులపై ఉన్న నిషేధాన్ని మరో ఏడాది పొడిగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. గత వైసీపీ ప్రభుత్వం అనుసరించిన మద్యం విధానం కూడా నేటి సమావేశంలో చర్చకు వచ్చింది. అక్రమాలకు అవకాశం లేని రీతిలో ఎక్సైజ్ విధానంలో మార్పులు, చేర్పులపై చర్చించారు.

## ఇసుక మాఫియాకు సెల్యూట్,
## అధికారులకు ఫ్యాంట్ తడిచిపోయింది, లిస్ట్ రెడీ

మొదటి పేజి తరువాయి

అధికారులు వైసీపీ ప్రభుత్వం లో ఇసుక వ్యాపారం చేసిన వైసీపీ కార్యకర్తలపై టీడీపీ నాయకులు ఫోకస్ పెట్టారు. గతంలో ఇసుక అక్రమాలకు సహకరించిన ప్రభుత్వ అధికారులకు సైతం ఇప్పుడు దడ మొదలైంది. గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక గోల్ మాల్ కారణంగా ప్రభుత్వ ప్రభుత్వ ఖజానాకు ఎంత నష్టం వచ్చింది అని ఆరా తీస్తున్నారు.

చంద్రబాబుకు మైనస్, పెద్దిరెడ్డికి ప్లస్ పాయింట్, అధికారం వచ్చినా రివర్స్ అయ్యింది

గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు చెప్పినట్లు తల ఊపిన రెవెన్యూ శాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, అటవి శాఖ అధికారులు ఇప్పుడు కూటమి ప్రభుత్వంలోని పెద్దలకు సమాధానం చెప్పలేక నాన్న ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జగన్ సీఎం అయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఇసుకకు ఎంత డిమాండ్ వచ్చిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇసుక క్వారీలు మొత్తం ఆసమయంలో వైసీపీ నాయకుల చేతుల్లోకి వెళ్ళిపోయింది. వైసీపీ నాయకులు ఒక్క లోడ్ ఇసుకకు ఎంత ధర నిర్ణయిస్తారో అంతే డబ్బులు పెట్టి ప్రజలు ఆ ఇసుకను కొనుగోలు చేశారు. ఆ ఇసుక కూడా సరైన సమయానికి అందుబాటులో లేకపోవడంతో ఇండ్లు, భవనాలు నిర్మిస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక వైసీపీ ప్రభుత్వంలో ఇసుక రీచ్ పాయింట్లు అడ్డాగా చేసుకున్న వైసీపీ నాయకులు చెలరేగి పోయారని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పదేపదే ఆరోపించారు.

తిరుపతిలో ఆ భూములు గోవింద గోవింద, ఎన్ని వందల రూ. కోట్లు, ఎన్ని ఎకరాలో తెలుసా?

వైసీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలగా ఇసుక బంగారం ధరలు తలపించిందని ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వం ఓడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అసెంబ్లీ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఉచిత పంపిణి చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే ఇసుక ప్రజలకు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో ఇసుక వ్యాపారం చేసి ప్రజలను నిలువు దోపిడీ చేసిన వైసీపీ నాయకులు, ఆ పార్టీ నాయకులకు సహకరించిన ప్రభుత్వ అధికారుల వివరాలు సేకరిస్తున్న టీడీపీ, జనసేన నాయకులు ఆ పార్టీ హైకమాండ్ కు నివేదిక పంపిస్తున్నారని తెలిసింది. ఇసుక దందాలో వైసీపీ కార్యకర్తలు తప్పించుకున్నా ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించిన అధికారులను మాత్రం వదిలిపెట్టకూడదని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని తెలిసింది.

## పాఠ్యపుస్తకాల్లో ప్రవేశికను తొలగించడం సరికాదు..

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ చీఫ్ మల్లి కార్జున్ ఖర్గే మాట్లా డుతూ..భారత రాజ్యాం గానికి ఆత్మ, పునాది అయిన ప్రవేశికను పాఠ్యపుస్తకాల్లో ప్రచురిచేవారని తెలిపారు. పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రవేశిక ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కానీ దీనిని పాఠ్యపుస్తకాల్లో చేర్చడం ద్వారా ఇది దేశంపై మతపరమైన భావజాలాన్ని రుద్దే ప్రయత్నమని ఆరోపించారు. సామాజిక ప్రజాస్వామ్యం పునాదిగా ఉంటే తప్ప రాజకీయ ప్రజాస్వామ్యం కొనసాగదని అభిప్రాయపడ్డారు. ప్రతి పౌరుడూ భావి తరానికి ఉపయోగపడే ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, పునాది సూత్రాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్ఎస్ఎస్, బీజేపీలు పాఠ్యాంశాలను తారుమారు చేయడం ద్వారా ప్రజలపై తమ మతతత్వ భావజాలాన్ని రుద్దడానికి ప్రయత్నిస్తున్నాయని ఫైర్ అయ్యారు. ఎన్సీఈఆర్టీ తీసుకున్న చర్య సరైనది కాదని తెలిపారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, పాఠ్యపుస్తకాల నుంచి పీఠికను తొలగించే చర్యను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రాజ్యాంగ రక్షణకు కట్టుబడి ఉన్నాం: జేపీ నడ్డా : ఖర్గే వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. రాజ్యాంగ రక్షణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తాను ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాన్ని గానీ, మార్పును గానీ చూడనప్పటికీ రాజ్యాంగ విలువలను దుర్వినియోగం చేస్తే సహించేది లేదన్నారు. ఈ అంశంపై అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. మోదీ నాయకత్వంలోని ప్రభుత్వంలో ఎటువంటి భయం అవసరం లేదని స్పష్టం చేశారు.

# ఇంటింటికి మొక్కలను పంపిణీ

## మున్సిపల్ కమిషనర్ టి మోహన్






మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లో మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎనిమిదవ వార్డు మరియు 13వ వార్డులో ఖాళీ ప్లాట్ లలో ఆగిన నీళ్లను కచ్చా మురికి కాలువ తవ్వించి పైపులు వేసి నీళ్లను బయటకు పంపడం జరిగింది పదో వార్డులో ఉన్నటువంటి ఎమ్మార్వో ఆఫీస్ మరియు సబ్ ట్రెజరీ ఆఫీసులో పిచ్చి మొక్కలను తొలగించి క్లీన్ చేయించడం జరిగింది 25వ వార్డులో ప్రాథమిక పాఠశాలలో పిచ్చి మొక్కలను తొలగించి క్లీన్ చేయించడం జరిగింది 9,15,23 వార్డులలో ఆంటీలర్వా స్ప్రే చేయించడం8,9,12,14,15,16,24,26 వార్డులలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కౌన్సిలర్స్ చర్లపల్లి లక్ష్మి మగ్రిపోచయ్య డి వరలక్ష్మి ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఆర్ ఐ అక్షయ్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ పాల్గొన్నారు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన...

## చందాయిపేట తాజామాజీ సర్పంచ్ బుడ్డస్వర్ణలత-భాగ్యరాజ్....




మెదక్(గౌతమ్ న్యూస్): మెదక్ జిల్లా చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కొయ్యల సత్యమ్మ విషయం తెలుసుకున్న చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్ కుటుంబాన్ని పరామర్శించి తనకు తోచిన సహాయంగా అందజేశారు. మరణించిన కొయ్యల సత్యమ్మ దశదినకర్మకు చందాయిపేట గ్రామప్రజల ఆశీర్వాదంతో బుధవారం చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామంలో 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ సర్పంచ్ సర్పంచ్ బుడ్డస్వర్ణలత, మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ .ఈ కార్యక్రమంలో ఆవుసులరమేష్, జోగుమల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నంది అవార్డు గ్రహీత మల్లేష్ యాదవ్ ని ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావ్

## జడ్పీ మాజీ చైర్మన్ దావ వసంత



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): జాతీయ నంది అవార్డు పొందిన గనవేని మల్లేష్ యాదవ్ ని శాలువాతో సత్కరించి జ్ఞాపికని అందించి ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్లవిద్యాసాగర్ రావ్ మాజీజడ్పీ చైర్మన్ దావ వసంతసురేష్ ఈసందర్భంగా జిల్లాఅధ్యక్షుడు విద్యా సాగర్‌రావ్, దావవసంత లు మాట్లాడుతూ మల్లేష్ యాదవ్ జిల్లా వ్యాప్తంగా సామజిక సేవలు అందించి యువకులకు స్ఫూర్తి గా నిలుస్తూ జాతీయ నంది అవార్డు స్వీకరించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో... దావ సురేష్, తుమ్మ గంగాధర్, అనుమల్ల మహేష్, పోరండ్ల గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా భవన నిర్మాణాన్ని చేపట్టండి

## టి ఎన్ జీ ఓస్ నాయకులకు విజ్ఞప్తి చేసిన.

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలంలోని రాంనగర్లో అసంపూర్తిగా నిర్మించిన టి ఎన్ జీ ఓస్ భవనం వల్ల ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురిఅవుతున్నారని, దీనిపై సంఘం నాయకులు స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. రాంనగర్లో టి ఎన్ జీ ఓస్ భవనం నిర్మిస్తున్న ప్రాంతాన్ని స్థానికుల విజ్ఞప్తి మేరకు అయన సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ భవనం నిర్మాణంకోసం పెద్ద ఎత్తున గుంటలు తీసి వదిలివేయడంతో వరదనీరు గుంటల్లో చేరి ఆ ప్రాంత ప్రజలకు అసౌకర్యంగా మారిందని, పారిశుధ్యం లోపించి ప్రజలు ఇబ్బందులకు గురిఅవుతున్నారని అన్నారు. సమస్యను ఫోన్ ద్వారా సంబంధిత టి ఎన్ జీ ఓస్ నాయకులకు వివరించి సత్వరమే పనులు ప్రారంభించాలని, కనీసం బేస్ పనులు పూర్తి చేసి నీరు నిలవకుండా చూడాలను సూచించారు. సమస్యను స్థానిక ఎమ్మెల్యే సాంబశివరావుకు వివరించినట్లు అయన తెలిపారు. సాబీర్ పాషా వెంట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, నాయకులు నేరెళ్ల రమేష్, పిడుగు శ్రీనివాస్, యాంగ్ర మహేష్ తదితరులు వున్నారు.

# నూతన సబ్ రిజిస్ట్రార్ కు ఘనంగా సన్మానం



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణం లో నూతన సబ్ రిజిస్ట్రార్ గా మహమ్మద్ ఆసిఫ్ ఉద్దీన్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన ఆర్మూర్ నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్ పల్లి సబ్ రిజిస్ట్రార్ గా తన వంతు బాధ్యతలు నిర్వహిస్తానన్నారు. అనంతరం దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయ రంగరాజు ఆధ్వర్యంలో ఆయనను ఘనంగాసన్మానించారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఎస్ ఎం ఎం హుస్సేని, బి.శ్రీనివాస్ , డి.సుధీర్ , అహ్మద్ పాషా, సోహెల్ రవి, సర్వర్ ,తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి కాంగ్రెస్ లో మరోసారి బయటపడ్డ విభేదాలు!!

## అధికార పార్టీలోనే ప్రతిపక్ష హోదా!!

## చిన్నారెడ్డి వర్గీలను కట్టడి చేసిన పోలీసులు!!

## ఆర్టీసీ బస్సు ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే!!

## వనపర్తి కాంగ్రెస్ లో వింత ఆచారం!!




నాగర్ కర్నూల్ వనపర్తి (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వనపర్తి నియోజకవర్గం రాజకీయాలకు పెట్టిన పేరు కానీ ఈ మధ్యకాలంలో అధికార పార్టీలోనే ప్రతిపక్ష హోదాలో వర్గ విభేదాలు చోటు చేసుకున్నాయి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ప్రజా పాలన కన్వీనర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల చిన్నారెడ్డి మధ్య గత



అసెంబ్లీ ఎన్నికల నుంచి కొనసాగుతున్న వర్గం పోరు రోజురోజుకు రాజు మలుచుకుంటుంది, చిన్నారెడ్డి ప్రారంభోత్సవాలను ఎమ్మెల్యే ప్రోటోకాల్ ను ధిక్కరించి ఏ విధంగా ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రభుత్వంలోని వివిధ శాఖల అధికారులను ప్రశ్నించడం, మరో పక్క ఎమ్మెల్యే మేఘా రెడ్డి చిన్నారెడ్డికి తెలవకుండా ప్రారంభోత్సవాలు ప్రోటోకాల్న పాటించడం లేదని గత కొన్ని నెలల నుంచి మండల పరిషత్ సమావేశాలలో ,జిల్లా పరిషత్ సమావేశాలలో, ఇటీవల రైతు రుణమాఫీ పైన జరిగిన సమీక్ష సమావేశంలో కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇద్దరు మధ్యన ప్రోటోకాల్ వివాదం కొనసాగింది, ఇది ఈ విధంగా ఉన్నప్పటికీ బుధవారం వనపర్తి జిల్లా పరిధిలోని మరికుంట గ్రామం నుంచి గోపాల్పేట వరకు ఉదయం సాయంత్రం రెండు ట్రిప్పులు ఆర్టీసీ బస్సును ప్రయాణికుల సౌకర్యార్థం కళాశాలలో పాఠశాలల విద్యార్థులు మెడికల్ కళాశాల విద్యార్థులకు సౌకర్యార్థం కోసం ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్టీసీ బస్సును ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ ప్రత్యేక స్పెషల్ బస్సును ఉదయం సాయంత్రం వేళల్లో నడిపించడానికి ఏర్పాటు చేశారు, ఈ బస్సు గతంలోనే ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి ప్రారంభోత్సవం చేయడానికి వెళ్లిన నేపథ్యంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అడ్డుకొని ప్రారంభోత్సవాన్ని నిలుపుదల చేశారు, అప్పట్లో ఇద్దరు మధ్యన గొడవ జరిగినప్పటికీ సద్దుమణిగిపోయింది, ఎట్టకేలకు తిరిగి భాషను పునర్ ప్రారంభించాలని స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రుల దగ్గర మంత్రం చేసి తన పంతాన్ని నెగ్గించుకున్నారు, అందుకే ఈరోజు మరి కుంట గ్రామం నుంచి గోపాల్పేట వరకు ఉదయం సాయంత్రం రెండు ట్రిప్పులు మెడికల్ కళాశాల విద్యార్థులతో పాటు, వివిధ కళాశాలల విద్యార్థులు సకాలంలో కళాశాలలకు చేరుకోవాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే చేసిన ప్రయత్నం ఫలించింది, ఈ సంఘటన ఈ విధంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్



పార్టీ నాయకులు, చిన్నారెడ్డి వర్గీయులు ఆర్టీసీ బస్సు డిపోలో ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బస్సును అడ్డుకున్నారు, ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు బస్సు డిపోకు చేరుకొని బస్సును అడ్డుకున్న చిన్నారెడ్డి వర్గీల పట్ల పోలీసుల మధ్యన బాహాబాయి, తోపులాటలు, వాగ్గివాదాలు కొన్ని గంటల పాటు కొనసాగాయి, ఈ విషయం తెలుసుకున్న స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు తన సిబ్బందితో మరో కొంత మంది ఎస్ఐలు పోలీస్ సిబ్బంది హుటా హుటిన డిపోకు చేరుకున్నారు, అప్పుడు సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణంరావుతో చిన్నారెడ్డి వర్గీల మధ్యన జరిగిన సంభాషణలు జరిగాయి, సీఐ ఆదేశాల మేరకు చిన్నారెడ్డి వర్గీలు సద్దుమణిగి వెళ్లిపోయారు, ఆ తర్వాత ఎమ్మెల్యే మరికుంట గ్రామంలో ఆర్టీసీ బస్సును జెండా ఊపి ప్రారంభోత్సవం చేస్తూ స్వయంగా ఆర్టీసీ స్పెషల్ బసను మరి కుంట నుంచి వనపర్తి మీదగా



గోపాల్పేట వరకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి, డ్రైవింగ్ చేస్తూ డ్రైవర్ గా పనిచేస్తూ ప్రజలకు కండ్లకు అర్థం కట్టే విధంగా కనిపించారు, మొత్తం మీద వివిధ కళాశాలల విద్యార్థుల శ్రేయస్సుకోసం ప్రయాణికుల సౌకర్యం కోసం ఉదయం వేళలో సాయంత్రం వేళలో బస్సు నడపడానికి ప్రతిపాదనలు చేసినప్పటికీ మరుగున పడ్డ ఈ విషయం పట్ల ఈరోజు తేటతెల్లమయింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు ఎమ్మెల్యే వర్గీయులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, కొల్లాపూర్ వనపర్తి నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు,

# వనపర్తి పోలీసుల అతి ఉత్సాహం!!

## చిన్నారెడ్డి వర్గీయుల ఆరోపణ

## చిన్నారెడ్డి వర్గీల మధ్య

## పోలీసుల మధ్య తోపులాట,!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలో బుధవారం ఆర్టిసి డిపో నుంచి వివిధ కళాశాలలో పాఠశాలలు మెడికల్ కళాశాల విద్యార్థులు ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ప్రత్యేకంగా స్పెషల్ బస్సును ఉదయం సాయంత్రం వేళలో నడిపించడానికి వనపర్తి డిపో మేనేజర్ వేణుగోపాల్ బస్సును స్థానిక



ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రారంభోత్సవం చేయడానికి సిద్ధం చేస్తున్న సందర్భంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాజీ మంత్రి, వనపర్తి లో పెట్టని పేరుగా చిన్నారెడ్డికి ఉన్నప్పటికీ ఆయనకు తెలువకుండా బస్సులు ఏ విధంగా ప్రారంభోత్సవం చేస్తారని చిన్నారెడ్డి వర్గీయులు బస్సు డిపోకు చేరుకొని బయటికి వెళ్లకుండా అడ్డుకున్నారు, ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు వనపర్తి డిపోకు చేరుకొని చిన్నారెడ్డి వర్గీల పైన జులుం ప్రదర్శించారు ,ఇద్దరు మధ్యన కొన్ని గంటల సమయం వరకు తోపులాటలు వాగ్వాదాలు కొనసాగాయి, గతంలో ఇదే బస్సును ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి ప్రారంభోత్సవం చేయడానికి వెళ్లిన సందర్భంలో వనపర్తి ఎమ్మెల్యే వర్గీయులు ప్రోటోకాల్ కు విరుద్ధంగా ప్రారంభోత్సవం చేయడానికి అడ్డుకున్నారు, అప్పట్లో చిన్నారెడ్డి వెనుదిరిగి వెళ్లిపోయారు, అభివృద్ధి కోసం సంక్షేమం కోసం వనపర్తి నియోజకవర్గ ప్రజల కోసం ఎవరు ప్రారంభోత్సవం చేసినా నాకు అభ్యంతరం లేదంటూ ప్రజలకు నష్టం జరగకుండా విద్యార్థులకు నష్టం జరగకుండా ఉండాలని ఆయన అప్పట్లో అందరికీ చెప్పి



వెళ్లిపోయారు, అప్పటినుంచి పెండింగ్లో ఉన్న బస్సు ప్రారంభోత్సవం ఎట్టకేలకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి తన పంతాన్ని నెగ్గించుకొని బస్సును జెండా ఊపి ప్రారంభించారు, ఆ తర్వాత మరి కుంట నుంచి గోపాల్పేట వరకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి స్వయంగా బస్సును నడుపుతూ



డ్రైవర్ గా కనిపించారు, మొత్తం మీద ఈ సంఘటన అధికార కాంగ్రెస్ పార్టీలో రచ్చ లేపుతుంది, ప్రతిపక్ష పార్టీలో ఉన్న నాయకులు చేయవలసిన పనులు చేయవలసిన ఉద్యమాలను ఆందోళన కార్యక్రమాలు, ఈ మధ్యకాలంలో వనపర్తి లో అధికార కాంగ్రెస్ పార్టీలో ఇద్దరి మధ్య వర్గం విభేదాలు, వర్గ పోరు వల్ల ఈ నియోజకవర్గ రాబోయే రోజుల్లో ఏం జరుగుతుందో అనే అనుమానం ఇద్దరి నాయకత్వంలోని వర్గీయులు క్యాడర్ ,కార్యకర్తలు ,ఆందోళన వ్యక్తం చేస్తున్నారు , ఇప్పుడే ఈ విధంగా ఉంది రాబోయే స్థానిక ఎన్నికల్లో ఇద్దరి మధ్యన ఏ విధమైనటువంటి కుంపటి రాజు తుందో తెలవని పరిస్థితి నెలకొన్నదని కార్యకర్తలు నాయకులు ఆందోళన చెందుతున్నారు, ఏది ఏమైనప్పటికీ చిన్నారెడ్డి తన అనుభవ దృష్ట్యా అవమానాలను భరిస్తూ ముందుకు సాగుతున్నారు, ఎమ్మెల్యే మాత్రం అభివృద్ధి తమ దేంగా నియోజకవర్గానికి కొన్ని వేల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ప్రకటిస్తూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నట్లు చెప్పుకుంటున్నారు, ఏమి జరుగుతుందో



నియోజకవర్గానికి ఏ విధంగా నిధులు వస్తాయో రాబోయే కొన్ని రోజుల్లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి, జి చిన్నారెడ్డి ప్రజలకు సమాధానం చెప్పే సమయం వస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు, ఏదో ఒకటి చెప్పి మాయమాటలతోనా కాలం గడుపుకుంటే గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతి పట్టక తప్పదని ఈ విషయాన్ని ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ప్రణాళిక సంఘం క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి గుర్తుపెట్టుకుని వనపర్తిలో కాంగ్రెస్ పార్టీలో వర్గ బేధాలు కుమ్ములాటలు లేకుండా చూడాలని ఇంతకాలం పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిమాండ్ చేస్తున్నారు,

# పోలీసులమని చెప్పి బెదిరించి విద్యార్థులను డబ్బులు అడిగి దాడి చేసిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసిన

## కొత్తగూడెం 2 టౌన్ సీఐ రమేష్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెంకు చెందిన విద్యార్థులైన ఆకాష్,తరుణ్ మరియు జస్వంత్ రాజు అను ముగ్గురు వ్యక్తులు రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ పాయింట్ జంక్షన్ వద్ద నేషనల్ హైవే మెయిన్ రోడ్డు దగ్గర రీల్స్ తీస్తుంటే వారిని చూసిన పెనగడపకు చెందిన నలుగురు వ్యక్తులు కారులో వస్తూ వారిని బెదిరించి మేము పోలీసులమని చెప్పి,మీరు ఇక్కడ ఎందుకు ఫోటోలు దిగుతున్నారు,మీరు గంజాయి బ్యాచ్ అని అంటూ వారి యొక్క ఫోటోలు తీసి,పోలీసులమని బెదిరించి వారిని డబ్బులు గురించి భయపెట్టారు. బెదిరిస్తూ వారిని తీసిన ఫోటోలను డిలీట్ చేయడానికి డబ్బులు ఇస్తేనే డిలీట్ చేస్తామని అనడంతో వీరు ముగ్గురు వారి యొక్క ఐడి కార్డు చూపించండి అని అడగడంతో ఈ నలుగురు కారులో వచ్చిన వ్యక్తులు మమ్మల్ని ఐడి కార్డ్ అడుగుతారా అంటూ వారిని కొట్టడం జరిగింది. నిందితులు దాడి చేస్తుండగానే ఈ ముగ్గురు విద్యార్థులు అక్కడి నుండి పారిపోయారు.ఈ విషయంపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి,విచారణ చేపట్టి నిన్న అనగా 06.08.2024 న నిందితులైన నలుగురు పెనగడపకు చెందిన ఎస్కే యాకూబ్ గౌరీ, ఎగ్గడి అశోక్, వడ్డే మనోజ్ మరియు పులిచర్ల శరత్ చంద్ర లను అదుపులోకి తీసుకొని విచారించి వారి వద్ద నుంచి కారు మరియు ఫోటోలు తీసిన సెల్ ఫోన్ ను స్వాధీనపరచుకొవడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులు మరియు ఇతర వ్యక్తులు ఈ విధంగా నిర్మానుష్య ప్రదేశాలకు వెళ్ళి ఫోటోషూట్స్,రీల్స్ లాంటివి తీసుకోవడం చేయకూడదని సీఐ రమేష్ తెలిపారు.రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశంఉన్నది కావునా ఎవరూ కూడా రోడ్ల మీద మరియు నిర్మాణంలో ఉన్న ప్రదేశాలకు, ప్రమాధకరమైన వాగులు,నదులు, చెరువులు వద్దకు వెళ్లి ఫోటోలు దిగడం రీల్స్ చేయడం వంటివి చేయొద్దని కోరారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్స్ లకు 6 పతకాలు

## జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె మహీధర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం హైదరాబాద్, సరూర్ నగర్ స్టేడియం లో 7 వ తేది న జరిగిన రాష్ట్ర జవెలిన్ త్రో అథ్లెటిక్స్ చంపియన్షిప్ లో బద్రాద్రి కొత్తగుడెం జిల్లా ఆథ్లెట్లు 10 మంది పాల్గొని 6 పతకాలు గెలుపొందారు ఇందులో మూడు బంగారు పతకాలు ,రెండు రజిత పతకాలు ,ఒక కాంశ్య పతకం గేలుపొందారని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .భద్రచలం కు చెందిన %౦ఎ% .అమ్రిన్ ,జవెలిన్ త్రో లో 16 సంవస్త్రలా విభాగం లో బంగారు పతకం ,టి .శ్రీతేజ ,జవెలిన్ త్రో 18 సంవస్త్రలా విభాగం లో బంగరు పతకం ,గండుగులపల్లి కి చెందిన ఎం.మసురేఖ జవెలిన్ త్రో కిడ్స్ విభాగం లో బంగారు పతకం , పాల్వంచ కు చెందిన స్ .మహేశ్వరీ ,జవెలిన్ త్రో మహిళ విభాగం లో రజిత పతకం ,కొత్తగుడెం కు చెందిన జె .దీక్షిత్ 100 మీటర్ల పరుగుపందెం 16 సంవస్త్రలా విభాగం లో రజిత పతకం ,భద్రచలం కు చెందిన ఎం.శ్రీవిద్య దొర 400 మీటర్ల పరుగుపందెం 14 సంవస్త్రలా విభాగం లో కాంశ్య పతకం గేలుపొందారని ఈ సందర్భముగా జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ ,భద్రచలం అథ్లెటిక్ కోచ్ జన్ను గిరిప్రసాద ,కోచ్ లు మల్లికార్జున ,పీడీ శ్వేత లను రాష్ట్ర అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి ,అర్గనైజింగ్ సెక్రటరి పి.వెంకటేస్వరరెడ్డిజిల్లాఅథ్లెటిక్స్అసోసియేషన్అధ్యకులుగొట్టపురాధాకృష్ణ ఆభినందిచారు

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక ద్రుష్టి సారించండి.

## మున్సిపల్, పంచాయతిరాజ్ శాఖల అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో పారిశుద్ధ్యం లోపించి ప్రజలు రోగాల భారినపడే పరిస్థితులు నెలకొనడంతో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మున్సిపల్, పంచాయతిరాజ్ శాఖల అధికారులను ఆదేశించారు. పరిశుద్ధ్య నిర్వహణపై అలసత్వం వహిస్తే సహించేదిలేదని, అవసరమైతే పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్యను పెంచి పనులు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిత్యం అందిబాటులో ఉండాలని, విషజ్వరాలు ప్రభలే ప్రాంతాలు, గ్రామాలు గుర్తించి తక్షణమే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా పరిస్థితిని అదుపులోకి తేవాలన్నారు. మున్సిపల్, పంచాయతి రాజ్ శాఖలతోపాటు వైద్య ఆరోగ్య శాఖా అధికారులు, సిబ్బంది ప్రజా క్షేత్రాల్లో వుండి సేవలు అందించాలన్నారు. వర్షాలు, వరదల కారణంగా నిర్వాసితులుగా మారె పేదలకు యుద్ధప్రాతిపదికన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలని, అందుకోసం ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా ఉపేక్షించేదిలేదన్నారు.

# నరకానికి ఆనావాళ్లు ఈ రహదారులు...



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): మండలంలోని కొండాపూర్ శివారు మురళి నగర్ గణేష్ నగర్ లకు అటవీ పల్లెలుగా గుర్తింపు ఉంది మురళి నగర్ లో సుమారు 200 గణేష్ నగర్ లో సుమారు 150 గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నాయి ఈ గ్రామాల ప్రజలు అన్ని అవసరాలకు కొండాపూర్ అసరవెల్లి గ్రామాల మీదుగా నల్లబెల్లి నర్సంపేట ప్రాంతాలకు వెళ్లాల్సి ఉంటుంది మురళి నగర్ నుంచి ఆసరవెల్లికి గణేష్ నగర్ నుంచి కొండాపూర్ కు నాలుగు కిలోమీటర్ల చొప్పున నడక తప్పని దుస్థితి ఈ పరిస్థితిలో గిరిజనులు వేదనకు గురి అవుతున్నారు యేటా వర్షాకాలంలో అటవీ పల్లెలకు వెళ్లే దారులు బురదమయం కావడం పరిపాటి ఫలితంగా రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు రోడ్లు ఇలా ఉన్నాయి ప్రయాణం సాగించేదెలా అంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మండలంలోని అటవీ పల్లెల్లో వర్షాకాలంలో బురదమయం అవుతున్న రోడ్లపై అత్యవసర సేవలకు ప్రజలు ఇబ్బంది పడుతున్న దుస్థితి నెలకొంది సదరు రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని రెండు దశాబ్దాలుగా అటవీ గ్రామాల ప్రజలు అధికారులు కు ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న పట్టించుకున్న దాఖలా లేవని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి కొద్ది రోజులుగా ఇటీవల కురుస్తున్న వర్షాలకు తో రోడ్లపై ప్రజలు నడవలేని దుస్థితి నెలకొంది కొద్దిపాటి వర్షానికి సైతం రోడ్లు బురదమయంగా మారడంతో నరకం కనబడుతుందని ప్రజలు వాపోతున్నారు అటవీ గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపరిచేందుకు ఈ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అయినా పనులు చేపట్టడం లేదు ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కొండాపూర్ గ్రామాన్ని సందర్శించి మురళి నగర్ గణేష్ నగర్ గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపరుస్తామని త్వరలో రోడ్ల నిర్మాణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు ఇప్పటికైనా ప్రభుత్వం అధికార పార్టీ నేతలు సంబంధిత శాఖల అధికారులు స్పందించి సమస్యను శాశ్వత ప్రతిపాదికన పరిష్కరించాలని అటవీ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ పై వినతి పత్రం అందజేత



నల్లబెల్లి (గౌతమ్ న్యూస్): భారతీయ జనత పార్టీ మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,దళిత మోర్చా మండల అధ్యక్షులు కామెర పాపయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం డిటి రాజేష్ కన్నా గారికి మెమోరడం ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల నిర్వహించిన ఎస్సీ డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రధాన హామీలైన అంబేద్కర్ అభయ హస్తం ,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి రుణాలు, షెడ్యూలు కులాల సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునర్నిర్మాణం తదితర అంశాలు రాష్ట్ర బడ్జెట్ల లో ఏలాంటి నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ.... అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలి ఎస్సీ ఉప కులాలు మాల మరియు మాదిగ కార్పొరేషన్లకు సంవత్సరానికి 750 కోట్లు కేటాయించాలి ప్రతి ఎస్సీ కుటుంబానికి శాశ్వత ఇల్లు నిర్మాణానికి రూ.5 లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలి ఎస్సీ హాస్టల్ పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధికై సబ్సిడీ రుణాలు సంవత్సరానికి రూ.1000 కోట్లు కేటాయించాలి. అని డిమాండ్ చేయడం జరిగింది. లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో అన్ని కలెక్టరేట్ ముట్టడిస్తాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్,దళిత మోర్చా మండల అధ్యక్షులు కామెర పాపయ్య,యువమోర్చా డివిజన్ కో కన్వీనర్ కడియాల విజయ్,మండల నాయకులు కొండ్లె రమేష్,మురికి మనోహర్,సురకంటి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కు నివాళులు అర్పించిన...

## మెదక్ జిల్లా ఎస్పి డి ఉదయ్ కుమార్ రెడ్డి....







మెదక్,(గౌతమ్ న్యూస్): మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ఈ రోజు రోడ్డు ప్రమాదం లో మరణించిన కానిస్టేబుల్ దుర్గపతి పిసి నెం 1886 కుటుంబానికి ఆయన స్వగ్రామం ఫరీద్ పూర్ తాండలో జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి దైర్యాన్నిచ్చారు. మరణ వార్త జిల్లా పోలీస్ యాంత్రాంగాన్ని కలచివేసిందని తన మరణం పట్ల జిల్లా పోలీస్ యాంత్రాంగం ప్రాగాడ సంతపాన్ని తెలియజేస్తున్నామని అన్నారు. తన చేతుల మీదుగా అంత్యక్రియ ఖర్చులకు గాను 20,000/- రూపాయల నగదును అందజేశారు. పోలీసు సంక్షేమం విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలియజేశారు. కానిస్టేబుల్ సతీమణి మంజుల గారిని జిల్లా ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి ఓదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేసినారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ లు దరించాలని కోరారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలం వ్యాప్తంగా భారీ వర్షం





టేకులపల్లి (గౌతమ్ న్యూస్): మంగళవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుంది. టేకులపల్లి మండలలో భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలు మండలంలో వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ముత్యాలంపాడు క్రాస్ రోడ్ నుండి ముత్యాలపాడు వెళ్లే మార్గంలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది పలు పంచాయతీలో ఉన్న చిన్న చిన్న వాగులు సహితం కూడా ఈ భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తద్వారా వాహనదారులు ఇటు రోజువారి కూలీలు భారీ వర్షాలు కారణంగా ఇబ్బంది పడుతున్నారు.

# హత్య కేసులో నిందితుని హతమార్చిన ప్రత్యర్థులు!!

## వనపర్తి లో దారుణ హత్య!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): 2024 జనవరిలో ఒక హత్య కేసులో నిందితుడిగా ఉన్న నేరస్తుడు కోర్టు కేసు కు నెలసరి వాయిదాలకు తిరుగుతున్న సందర్భంలో పసిగట్టి చివరకు గతంలో హత్య చేసిన నిందితుని హత్య చేసిన సంఘటన వనపర్తి జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది, పోలీసుల కథనం ప్రకారం వివరాల ఈ విధంగా ఉన్నాయి, వనపర్తి జిల్లా కేంద్రంలోని బుడుగ జంగాల కాలానికి చెందిన మండల శ్రీను అదే కాలానికి చెందిన రమేష్ అలియాస్ చింటూ మరియు సురేష్ అనే వ్యక్తులు ఈ సంవత్సరం జనవరి మాసంలో ఒక హత్య కేసులో హత్య చేసి దారుణంగా చంపి బావిలో పడవేసిన నేరంలో నేరస్తులుగా ఉన్నారని ఇదే కేసులో గతంలో హత్య చేసిన ప్రధాన నిందితుడు హైదరాబాదులో నివసిస్తున్న రమేష్ అలియాస్ (చింటూ) వయసు 25 సంవత్సరాలు ఇప్పటి లాగానే వనపర్తి కోర్టు వాయిదాలకు వచ్చేవాడని



### హత్యకు గురైన రమేష్

మంగళవారం కోర్టు హాజరైన రమేష్ అలియాస్ ( చింటూ) కోర్టు కేసు అయిన తర్వాత తిరిగి ప్రయాణం చేస్తున్న సందర్భంగా సమాచారం తెలుసుకున్న ప్రత్యర్థులు పసిగట్టి పగబట్టి గత కొన్ని నెలల నుంచి పథకం రచించి ఎప్పటికైనా చంపుతామని బెదిరిస్తున్నారని అప్పటినుంచి రమేష్ బుడగ జంగాల కాలనీ వదిలిపెట్టి హైదరాబాదులో ఉంటున్నాడు తప్పని పరిస్థితుల్లో కోర్టుకు హాజరు కాకపోతే ఏమి జరుగుతుందో అనే భయభ్రాంతులకు గురై న్యాయస్థానం ముందు హాజరు కావడానికి వచ్చాడని, ఇదే అదునుగా భావించి రమేష్ పైన కక్ష పెంచుకున్న అదే కాలనీ బుడగ జంగాల కాలానికి చెందిన మండ్ల శ్రీను, తో పాటు ఆయన కుటుంబ సభ్యులు, మరియు ఎల్లయ్య, గౌతమ్, అనే వ్యక్తులతో పాటు మరికొంతమంది, వనపర్తి జిల్లా సమీపంలోని నాగవరం గ్రామ శివారులోని డంపింగ్ యార్డ్ దగ్గర దాడి చేసి తీవ్రంగా కొట్టి అక్కడికక్కడే చంపి వేశారని, ఆ తర్వాత చనిపోయిన మృతదేహాన్ని మరికుంట గ్రామ సమీపంలోని ఔట్స్ కాట్, రహస్య ప్రాంతాలలో శవాన్ని వదిలిపెట్టి వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన సంఘటనను వివరిస్తూ లొంగిపోయారు, ఈ సంఘటన పట్ల వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ హత్య కేసు పై



### వనపర్తి సీఐ నాగభూషణరావు

ఇన్వెస్టిగేషన్ అధికారిగా వనపర్తి సిఐ నాగభూషణరావు, మరియు వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూ హత్యకు గురైన రమేష్ శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు, మృతుని కుటుంబ సభ్యులు చనిపోయిన మృతదేహాన్ని వనపర్తి స్మశాన వాటికలో దాన సంస్కారాలు నిర్వహించారు, ఈ సంఘటనలో మొత్తం 15 మంది




### వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి

నిందితులు ఉన్నట్లు పోలీసుల కు మృతుని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు, ప్రస్తుతం ఐదు మంది పోలీసుల అదుపులో ఉన్నట్లు మిగతా నిందితులు పరారీలో ఉన్నట్టు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి, ఈ కేసును తొందరలోనే మిగతా నేరస్తులను అరెస్టు చేసి కటకటాల పాల చేస్తామని సిఐ నాగభూషణరావు చెప్పారు, ఇలాంటి హత్యలు ఎప్పటికైనా ప్రమాదమని హత్యలు అరాచకాలు, దోపిడీలు దొంగతనాలు, అత్యాచారాలు, ఎప్పటికైనా ప్రమాదమని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించి ఇప్పటికైనా చైతన్యవంతులు కావాలని హత్యల వల్ల కుటుంబ జీవితాలను నాశనం అవుతున్నాయని, అయినా పోలీసులు ఎంత చెప్పినా కూడా ప్రజల్లో మార్పు రాకపోవడం పట్ల సిఐ నాగభూషణరావు తన ఆవేదన వ్యక్తం చేశారు, ఇలాంటి సంఘటనలు వనపర్తి జిల్లాలో కూడా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి పోలీసులు పక్క ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు,

# ఏకలవ్య మోడల్ స్కూల్ లో వైద్య శిబిరం



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఈరోజు ఆశ్రమ పాఠశాలల్లో మరియు ఏకలవ్య మోడల్ గురుకులంలో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలోని వైద్య బృందం వైద్య శిబిరాలు నిర్వహించి పిల్లలకు చికిత్సను అందించారు పిల్లలకు ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది కీటకాల ద్వారా వచ్చే వ్యాధులపై, కలుషితమైన ఆహారం నీటి ద్వారా వచ్చే వ్యాధులపై ,గాలి ద్వారా వచ్చే అంటు వ్యాధుల పై చర్మ సంబంధమైన అంటూ వ్యాధులపై అవగాహన కల్పించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది వ్యాధులు అవి వ్యాపించే విధానం వ్యాధులు రాకుండా మన జీవనశైలి ఎలా ఉండాలో



చిన్నప్పటినుండే అవగాహన కలిగి ఉండాలని డెంగ్యూ గున్యా వ్యాధులు రాకుండా నిండుగా బట్టలు వేసుకోవాలని పాదాలకు సాక్సులు ధరించాలని పిల్లలకు సూచించారు,వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత పాటించడం చిన్న వయసు నుంచే అలవర్చుకోవాలని మిగిలిపోయిన అన్నం ఆహార పదార్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయడం ద్వారా ఈగలు పెరిగే అవకాశం ఉంది కాబట్టి వ్యర్థాలను డస్ట్ బిన్ లో వేయడం అలవర్చుకోవాలని జలుబు దగ్గు లాంటి వ్యాధులు ఉన్నవాళ్లు మాస్కులు ధరించాలని ఆకుకూరలను కాయ కూరలను 15 నిమిషాలు ఉప్పు నీటిలో నానబెట్టిన తర్వాత పరిశుభ్రంగా కడిగిన తర్వాతనే వంటకు ఉపయోగించాలని వంట వారికి సూచించారు ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రావు, కస్తూర్బా గాంధీ, గురుకుల ప్రిన్సిపల్ సంతు, పోస్ట్ మెట్రిక్ బాయ్స్ హాస్టల్ వార్డెన్ వెంకట్, పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ సులోచన, ఏకలవ్య గురుకుల మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిశాంత్ కృష్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ లు ధరణి, రుక్సానా, హెల్త్ సూపర్వైజర్ లు నాగు బండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, రేష్మ, శైలజ, భవాని, సరిత, రమాదేవి, ఏఎన్ఎంలు స్వప్న, సులోచన, చంద్రకళ, సీతాదేవి, లక్ష్మి, మజహరి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉపముఖ్య మంత్రి భట్టి తో కూనంనేని భేటీ

## కేటీపీఎస్, నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై ఛర్చించిన ఎమ్మెల్యే.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు భేటీ అయ్యారు. ప్రగతి భవన్లోని విక్రమార్క ఛాంబర్లో బుధవారం భేటీ ఐన కూనంనేని నియోజకవర్గానికి సంబందించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లడంతోపాటు లేఖలు అందించారు. ఈ మేరకు భేటీ అంశాలను మీడియాకు వివరించారు. పాల్వంచ థర్మల్ విద్యుత్ కర్మాగారంలో ఇటీవల తొలగించిన ఏ, బి, సి ప్లాంట్ల స్థానంలో 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటుకు సంబందించిన ప్రక్రియను వేగవంతం చేయాలనీ, 800 యూనిట్ల ఉత్పత్తి సామర్ధ్యంతో రెండు ప్లాంట్లను ఏర్పాటు చేయాలనీ మంత్రిని కోరినట్లు తెలిపారు. కేటీపీఎస్ నందు చోటు చేసుకున్న రూ. రెండు వేల కోట్ల స్క్రాప్ కుంభకోణంలో పాత్రధారులు, సూత్రదారులు అవినీతిని, అక్రమాలు నిగ్గు తేల్చే విషయంలో జాంప్యం చోటు చేసుకుంటోందని, దీనిపై ప్రేత్యేక ద్రుష్టి సారించాల్సిన అవసరం ఉందని భట్టిని కోరినట్లు, ఈ కొంభకోణంపై సమగ్ర విచారణ జరిపించి ప్రజల ఆస్తిని కాపాడాలని కోరడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు. పిఆర్సీ కోసం చట్టబద్దంగా సమ్మె చేసిన ఉద్యోగులను అసబ్బద్ధంగా బదిలీ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ బదిలీలను నిలుపుదల చేయాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ప్రతిపాదనలో ఉన్న, జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబందించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరారు. కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో నూతన భూగర్భ ఘనులు ఏర్పాటు చేసి ఈ ప్రాంత అస్తిత్వాన్ని కాపాడాలని కోరినట్లు పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయడంతో పాటు, ప్రస్తుతం సింగరేణి క్వార్టర్లలో నివసించి పదవి విరమణ పొందిన కార్మికులకు వారు నివసించే క్వార్టర్లను కూల్చివేసే విధానానికి స్వస్తి చెప్పి వారికే కేటాయించి సొంతింటి కల నెరవేర్చాలని కోరినట్లు మాజీ కార్మికులకు సంస్థ ద్వారా చెల్లించే పెన్షన్ పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకునే విధంగా ప్రతిపాదించాలని బట్టినీ కోరినట్లు తెలిపారు.ఏడు నెలల కాలంలో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి పనుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు సంపూర్ణ సహాయ సహకార అందిస్తుండటంపై కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

# నేషనల్ ఎక్జిక్యూటివ్ బీహార్ టూర్ ముగించుకొని వచ్చిన టీయస్ జేయూ జిల్లా అధ్యక్షుడికి సన్మానం



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): బీహార్ లో జరిగిన నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఎక్జిక్యూటివ్ సమావేశానికి హాజరయ్యి జర్నలిస్టుల పక్షాన సమస్యలపై గలమెత్తి, జర్నలిస్ట్ డిమాండ్లను కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేలా రాష్ట్రనేతలతో కలసి జాతియ నేతలతో విశృతంగా చర్చించి, డిమాండ్ల పరిష్కారం కోసం నేషనల్ యూనియన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ మంత్రులకు నివేదిక అందించి, బుధవారం బీహార్ నుండి మహబూబాబాద్ జిల్లాకు చేరుకున్న తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిర్రగోని ఉదయ్ ధీర్ ను సన్మానించిన మహబూబాబాద్ జిల్లా జర్నలిస్ట్ నేతలు. పోరాడేతత్వంతో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం కృషి కొనసాగిస్తున్న తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు లేతాకుల గోపి, మల్లారపు నగేష్, శెట్టి వెంకన్న, జెల్లి శ్రవణ్ కుమార్, పోతుగంటి సతీష్ చారీ, రాచకొండ ప్రవీన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం కేజీబీవీ స్కూల్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం

## ఎస్సై తిరుపతి.



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ విద్యార్థినిలకు సమాజంలో జరుగుతున్న సైబర్ క్రైమ్,మైనర్ బాలికలకు వివాహాలపై అవగాహన కార్యక్రమమును ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని వాటి వల్ల సైబర్ నేరగాళ్లు స్మార్ట్ ఫోనులకు వచ్చే పలు రకాల యాప్స్ ను చూసుకోకుండా ఓపెన్ చేస్తే మన అకౌంట్ లోని డబ్బులు మనకు తెలియకుండానే దోచేయడం జరుగుతుందని దీనిపై విద్యార్థులకు పేరెంట్స్ పూర్తి అవగాహన చేయాలని కోరారు.విద్యార్థినిలు కష్టపడి చదువుకొని వృద్ధిలోకి రావాలని ఆంకాంక్షించారు.అదే విదంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉచ్ఛహాన్ని నింపుతాయని ప్రతి రోజు వ్యాయామం చెయ్యాలని తెలిపారు.విద్యార్థినిలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్కూల్ స్పెషల్ ఆఫీసర్, పీజీ సిఆర్టి, యూజీ సిఆర్టి,టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్,ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



# గతపాలకుల నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఎస్సిబి కాలనీకి వరద ముప్పు

సమస్యకు శాశ్వత పరిస్కారానికి ఎమ్మెల్యే కూనంనేని కృషి.
ఎస్సిబి నగర్, మాతాశిశు ఆస్పత్రి ప్రాంతాన్ని సందర్శించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : గతపాలకుల నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ప్రతి ఏటా వర్షాకాలంలో కొత్తగూడెం పట్టణంలోకి రామవరం ఏరియా ఎస్సిబి కాలనీ నివాస్తులు ముంపుకు గురై ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఆరోపించారు. బుధవారం ఎస్సిబి నగర్ ప్రాంతాన్ని సందర్శించి ప్రజలు పడుతున్న ఇబ్బందులని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఎస్సిబి నగర్ వరద ముంపుకు గురై ఇండ్లను ఖాళీచేసి వేరే చోట తలదాచుకునే పరిస్థితికి శాశ్వత పరిస్కారం చూపించే విషయంలో గత పాలకులు విఫలం చెందారని, ఈ సమస్యపై సిపిఐ ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళనలు నిర్వహించినప్పటికీ కంటితుడుపు చర్యలు మాత్రమే చేపట్టి గాలికి వదిలేశారని అన్నారు. ఈ సమస్యకు కొత్తగూడెం శానససభ సభ్యులు కూనంనేని సాంబశివరావు శాశ్వత పరిస్కారం చూపేందుకు ప్రత్యేక ద్రుష్టి సారించారని, సమస్య పరిస్కారానికి నిధులు మంజూరి చేయించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. అనంతరరం రామవరంలోని మాతా శిశు ఆస్పత్రి ప్రాంతాన్ని సందర్శించారు. ఆస్పత్రికి వెళ్లే దారిలో కల్వర్టు పొంగి పొర్లి ఆస్పత్రికి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తామని తెలిపారు. సాబీర్ పాషా వెంట 8వ వార్డ్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, పెయ్యల రంగారావు, వాకపల్లి హరినాథ్, కె రవి, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూజేషన్లను రద్దు చేయాలి

యూటీఎఫ్ ధర్నాకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు
మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలి
ఎస్ఎఫ్ఐ మానుకోట జిల్లా కో-కన్వినర్ గుగులోతు సూర్య ప్రకాష్ నాయక్




మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): బుధవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక ఎంఆర్ఓ సెంటర్ ముందు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సంపూర్ణంగా మద్దతు తెలియజేసింది. మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గుగులోతు సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పై చర్యలు తీసుకోవాలి అని కోరుతూ భారీ వర్షంలో సైతం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు చేపట్టిన ధర్నాలో భాగంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించి ధర్నాను ఉద్దేశించి జిల్లా కో-కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్ మాట్లాడుతు ప్రతి సంవత్సరం ప్రభుత్వ బడులో టీచర్స్ డే రోజు విద్యార్థులు సెల్ఫ్ టీచింగ్ బోధిస్తారు. అందులో ఒక విద్యార్థి డిఈఓ గా బాధ్యతలు తీసుకొని వ్యవహరిస్తాడు. ఆ విద్యార్థికి ఉన్న అవగాహన మహబూబాబాద్ డిఈఓ కు లేదని గుగులోతు సూర్య ప్రకాష్ తెలిపారు. తక్షణమే విద్యాశాఖ అధికారి పై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో యూటీఎఫ్ చేసే ఉద్యమాలకు భారత విద్యార్థి ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఉపాధ్యాయులకు అక్రమ డిప్యూటేశన్ ఇస్తూ, తనకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులకు పోస్టు ఇస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. తాజాగా ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో సైతం విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నచోట తక్కువ టీచర్ పోస్టులు ఇచ్చి, తక్కువ విద్యార్థులు ఉన్నచోట ఎక్కువ టీచర్ పోస్టులను కేటాయించారని, ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని స్టేట్మెంట్లు ఇస్తున్న విద్యాశాఖ అధికారి కేవలం పేపర్ స్టేట్మెంట్లకే పరిమితమయ్యారు తప్ప ఆచరణలో మాత్రం గుడ్డిగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. డిఈఓ రామారావు తన వ్యక్తిగత స్వలాభం కోసం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు, ఎస్ఎఫ్ఐ నాయకులు వీరన్న, తరుణ్ లు పాల్గొన్నారు.

# అలిగేరు వాగు లోలెవల్ వంతెన పై నుండి ఉధృతంగా వరద నీరు ప్రవాహం





బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోఏజెన్సీ అటవి ప్రాంతంలో బుధవారం ఉదయం నుండి ఎడ తెరిపి లేకుండా వర్షం పడుతుండటంతో అలిగేరు వాగు ఉధృతం గా ప్రవహించడంతో సత్యనారాయణ పురం గ్రామ సమీపంలో లో లెవల్ వంతెనపై నుండి ప్రవహిస్థున్న వరద నీరు. రైతులు సాగు పనులపై అటు వైపు వెళ్లే వారికి అసౌకర్యం కలిగింది.ఇదే పరిస్థితి కొనసాగితే పై నుండి వరద నీరు బారీగా వాగుల ఉధృతం గా ప్రవహించి పలు గ్రామాలకు రాక పోకలు నిలిచి పోయే అవకాశం ఉంది.

# తిమ్మరానిపాహడ్ సెక్టర్ పరిధిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..

అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమాన్ని పురస్కరించు కొన్నారు




నర్సంపేట (గౌతమ్ న్యూస్): చెన్నారావుపేట మండలం తిమ్మరాయనపాడ్ సెక్టార్ పరిధిలోని నడిమి తండా అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్లు తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు రోగనిరోధక శక్తిని పెంచుతున్నది దానివల్ల పిల్లలకి అంటువ్యాధులు రాకుండా నిరోధక శక్తిని పెంచే అవకాశం చాలా ఉన్నాయి, కాబట్టి తల్లి ప్రసవించిన కొన్ని నిమిషాలలో తల్లిపాలు పిల్లలకి పట్టించడం ఆరోగ్యానికి చాలా మంచిది అంగన్వాడి సెంటర్లలో వచ్చే పౌష్టికరమైనటువంటి ఆహారం గర్భిణీలకు అలాగే పిల్లలకు సరైన సమయంలో తీసుకున్నట్లయితే చాలా మట్టుకు తల్లులు మరియు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత,అరుణకుమారి, పుష్పలత, ఇందిరా,స్వర్ణలత, సుజాత,కవిత,సుగుణ,మేరీ రాజ్యం, అమ్మాజీ ఆయమ్మ అనూష, ఆశా కార్యకర్తలు సాలమ్మ, లలిత మరియు తల్లుల పిల్లలు పాల్గొనడం జరిగింది.

# స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం కోసం జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి రెండు రోజులు జిల్లా అధికారులందరూ ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారని, మిగతా రెండు రోజులు కూడా పూర్తి శ్రద్ధతో, కార్యక్రమాల్లో పాల్గొనాలని, రేపు గురువారం నాడు జిల్లాలోని అన్ని మండలాల్లో, అన్ని గ్రామాలలో ఫీవర్ సర్వే జరగాలని అంగన్వాడి ఆశ ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లాలోని ప్రతి ఇంటికి వెళ్లి జ్వర పిడుతుల వివరాలు సేకరించాలని, ప్రజలను కాచి చల్లార్చిన నీరు తాగాల్సిందిగా తెలపాలని ఎవరికైనా జ్వరం వచ్చి ఉంటే మందులు ఇచ్చి, అవసరమైతే ఆసుపత్రికి వెంటనే తీసుకువెళ్లాలని, డెంగ్యూ మలేరియా అనుమాన కేసులకు వెంటనే రక్త పరీక్షలు చేయించాలని ఆదేశించారు. అదేవిధంగా వనమహోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్, హెల్త్ సెంటర్లో, అంగన్వాడి సెంటర్లలో విధిగా ఔషధ మొక్కలైన తులసి,ఇన్సులిన్, రణపాల నేల ఉసిరి,తిప్పతీగ మొక్కలు, మరియు మునగ,కరేపాకు వెలగ,ఉసిరి,, చింత, పనస 100% నాటాలని, జిల్లా కలెక్టర్ పర్యటనలో ఎక్కడైనా ఖాళీ స్థలం ఉండి ఈ మొక్కలు నాటక పోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీ సిబ్బంది, ఎంపీ ఓలు, ఎంపీడీవోలు, గ్రామాలలో గల వార్డుల వారీగా డాగ్ సర్వే నిర్వహించి, కుక్కల సంతతి నిలుపుదలకు చర్యలు చేపట్టడానికి నివేదిక సమర్పించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంతా రోడ్ల పక్కన నీరు నిల్వ ఉండే స్థలాన్ని గుర్తించి ఆ నీటిని ఇంకుడు గుంతల ద్వారా నివారించాలని సూచించారు. ఇంకుడు గుంతలు కావలసిన ప్రతిపాదనలు వెంటనే కలెక్టర్ కార్యాలయమునకు సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని మెయిన్ రోడ్లలో గోతులు పడ్డచోట యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసే కార్యక్రమం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 09-08-24 శుక్రవారం నాడు జిల్లాలోని అన్ని ప్రభుత్వకార్యాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు, శుభ్ర పరచాలని వర్షాకాలం వల్ల దోమల వల్ల జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులందరూ చిత్తశుద్ధితో తమ తమ కార్యాలయల పరిసరాలు శుభ్ర పరుచుకోవాలని ఆదేశించారు.

# తెలంగాణ జాతిపోరు ఆల్బమ్ నృత్య ప్రదర్శన చేసిన

మహబూబాబాద్ జిల్లా ప్రజానాట్య మండలి చిన్నారి కళాకారులు

మానుకోట/హైదరాబాద్/(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ప్రజా కళల పండుగలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి రాసిన తెలంగాణ జాతిపోరు ఆల్బమ్ నృత్య ప్రదర్శన చేసిన మహబూబాబాద్ జిల్లా ప్రజానాట్యమండలి చిన్నారి కళాకారులు. తెలంగాణ రాష్ట్ర ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన తెలంగాణ ప్రజా కళల పండుగ కార్యక్రమంలో మహబూబాబాద్ ప్రజానాట్యమండలి చిన్నారులు బుధవారం సిపిఐ




మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి రాసిన తెలంగాణ జాతి పోరు పాట ఆల్బమ్ నృత్య ప్రదర్శన రవీంద్ర భారతిలో ప్రదర్శించారు.




ఈ సందర్భంగా తెలంగాణ జాతిపోరు పాట ఈ సందర్భంగా పలువురుని ఆకట్టుకుంది నిత్య ప్రదర్శన జరుగుతున్నంత సేపు చప్పట్లతో రవీంద్ర భారతి మారుమోగింది. ఇక్కడికి వచ్చిన ప్రముఖులు అందరూ పాట రాసిన బి.అజయ్ సారధి రెడ్డి ని, చిన్నారి కళాకారులను ప్రజానాట్యమండలి నేతలను అభినందించారు. మూడు తరాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యమాన్ని ఈ సందర్భంగా ప్రేక్షకులు రవీంద్రభారత్ కి వచ్చిన ప్రజలందరూ ఆసక్తిగా తిలకించారు. రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రజానాట్యమండలి మహబూబాబాద్ జిల్లా నేతలు కట్లోజు పాండురంగ చారి, కేదాసు రమేష్, సిపిఐ నేతలు రేషపల్లి నవీన్, మామిండ్ల సాంబలక్ష్మి, తండా శ్రీనాథ్, డాన్స్ మాస్టర్ స్నిక్కి, చిన్నారి కళాకారులు వాసవి చంద్రిక, అక్షిత, వర్షిత, లాస్య, సమీరా, నవ్య శ్రీ నైతి, హారిక, సుష్మిక, సాహితీ, లిఖిత, రోహిత, సాత్విక, పూజిత, ఉమా, ఊర్మిళ, సాయి ప్రమీ వర్షిత్ పాల్గొన్నారు

# ఉచిత స్వయం ఉపాధి వృత్తి విద్యా శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష.

సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెం రాజు, సేవా సమితి అధ్యక్షురాలు మధురవాణి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు సింగరేణి సేవా సమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ మొదలగు వృత్తి విద్య శిక్షణను ఆర్థిక సంవత్సరం 2023-24లో పూర్తి చేసిన మహిళలకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు మరియు కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి. మధురవాణి షాలెం రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ అందిస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణను పొందిన మహిళలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఉండాలని అలాగే నిరుద్యోగతను తగ్గించుటకు మహిళలకు, గృహిణులకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని మరియు ఈ వృత్తి శిక్షణను నేర్చుకున్న మహిళలు తమ ద్వారా ఇతరులకు జీవనోపాధి కల్పించే విధంగా ఉండాలని తెలియజేశారు. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం 2024-25 గాను కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణ కోర్సులలో చేరిన మహిళలు మరియు గృహిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు బ్యూటిషన్ కోర్సులలో వృత్తి శిక్షణను పొందిన మొత్తం 375 మంది మహిళలకు గాను 206 మంది మహిళలకు ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు రుద్రంపూర్ గౌతమ్ పూర్, రామవరం మరియు ములుగు గూడెం మహిళలకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. రేపు తేదీ.08.08.2024 న సత్తుపల్లి నందు శిక్షణ పొందిన మిగిలిన 159 మంది మహిళలకు సత్తుపల్లి లోని వివిధ సేవా సెంటర్ నందు రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్ష నిర్వహణలో సీనియర్ పిఓ ఎం. మురళి, భవాని రవీందర్, డి. శివ కుమార్ సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ (హైదరాబాద్) బి.నరేష్, ఖాదీ గ్రామ ఉద్యోగ్ మహా విద్యాలయ అధికారి, కొత్తగూడెం ఏరియా సేవ కో-ఆర్డినేటర్ సిహెచ్ సాగర్ , సేవా సెక్రటరీలు అనిత, ఇతర వృత్తి శిక్షణ ఇచ్చు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): సింగరేణి భవన్ : సింగరేణిలో 327 పోస్టులకు ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు 7 జిల్లాల్లోని 32 పరీక్ష కేంద్రాల్లో నిర్వహణ పరీక్షకు హాజరైన 29,291 మంది అభ్యర్థులు... 84 శాతం హాజరు వారం రోజుల్లో కీ విడుదల... అభ్యంతరాల స్వీకరణ సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి సింగరేణి భవన్, ఆగస్టు 7, 2024 సింగరేణి లో 327 ఎక్స్ టర్నల్ ఉద్యోగాల భర్తీకి ఈ నెల 6, 7 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్షలను విజయవంతంగా నిర్వహించినట్లు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం తెలిపారు. మేనేజ్ మెంట్ ట్రెయినీ( ఈ అండ్ ఎం) -42 పోస్టులకు, మేనేజ్ మెంట్ ట్రెయినీ (సిస్టమ్స్)-07 పోస్టులకు, జేఎంఈటీ-100, అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ(మెకానికల్)-09, అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ(ఎలక్ట్రికల్)-24, ఫిట్టర్ ట్రెయినీ-47, ఎలక్ట్రిషియన్ ట్రెయినీ-98 పోస్టులకు పరీక్షలు పూర్తయ్యాయన్నారు. రాష్ట్రంలోని 7 జిల్లాల్లో 32 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించగా.. 29,291 మంది హాజరైనట్లు తెలిపారు. 84 శాతం హాజరు నమోదైందన్నారు. వారం రోజుల్లో ప్రాథమిక కీ విడుదల చేస్తామని.. దానిపై అభ్యంతరాలను స్వీకరించడానికి గడువును ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరులోగా ఫలితాలను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. గత నెల 20, 21వ తేదీల్లో 272 పోస్టులకు, తాజాగా 327 పోస్టులకు విజయవంతంగా పరీక్షలు నిర్వహించడంతో ఈ ఏడాది సింగరేణి ఆధ్వర్యంలో నిర్దేశించుకున్న 599 ఎక్స్ టర్నల్ పోస్టులకు సంబంధించిన పరీక్షలు పూర్తయ్యాయన్నారు. ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షల సందర్భంగా పూర్తి పారదర్శకంగా బయోమెట్రిక్, ఐరిష్ పరికరాల ద్వారా అభ్యర్థుల వివరాల నమోదు, తనిఖీ చేపట్టారు. సి సి కెమెరాల నిఘా మధ్యన విజయవంతంగా పరీక్షలు నిర్వహించినట్లు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్



ప్రకటించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం ద్వారా పరీక్షల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉండదని, ఎటువంటి రికమండేషన్ లకు తావు ఉండదని కనుక సింగరేణి లో ఉద్యోగాలు ఇప్పిస్తామని. ఎవరైనా మోసగాళ్లు మాయ మాటలు చెప్తే నమ్మి మోసపోవొద్దని, అటువంటి వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ విభాగానికి, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సి అండ్ ఎండి శ్రీ ఎన్. బలరామ్ కోరారు.

## పోస్టుల వారీగా అభ్యర్థుల హాజరు ఇలా..


అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెయినీ(ఎలక్ట్రికల్) పోస్టు కు 3491 , జూనియర్ మైనింగ్ ఇంజినీర్ ట్రెయినీ పోస్టులకు 5001 మంది, ఎలక్ట్రిషియన్ ట్రెయినీ పోస్టుకు 5539 మంది, ఫిట్టర్ పోస్టుకు 3666 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఈ అండ్ ఎం) పోస్టుకు 7965 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ (సిస్టమ్స్) పోస్టుకు 1708 మంది, అసిస్టెంట్ ఫోర్మెన్ (మెకానికల్) పోస్టుకు 1921 మంది హాజరయ్యారు.

# మండలంలో భారీ వర్షం

## చెరువులను తలపించేలా పంట పొలాలు

### భారీ వర్షాలకు రైతు కంట కన్నీరు.

### వరదలకు కొట్టుకుపోతున్న వరి పంట పొలాలు



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, పందిపంపుల ,మసివాగు ,తిమ్మాపురం ఉడుగుల వాగులు వంకలు పొంగి ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచి పోయాయి. దీనితో రైతుల వ్యవసాయ పనులకు ఆటంకం కలిగింది.వర్షంతో బయ్యారం పెద్ద చెరువు కాలువలు పొంగి ప్రవహించడంతో పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరి రైతుల పంట పొలాల నాట్లు కొట్టుక పోయి మేటలు వేశాయి. ఈ అకాల వర్షంతో రైతుల వరి పొలాలుకొట్టుక పోయి గండ్లు పడినట్లు సమాచారం. దీనితో రైతులు ఆంధోళన వ్యక్తం చేస్థున్నారు. వర్షం వల్ల వందలాది ఎకరాల పత్తిపంట,మొక్క జొన్న నీటిలో మునగడంతో రైతులు ఆందోళన,చెందుతున్నారు..బయ్యారం మండలంలోని పెద్ద గుట్టపై గల పాండవుల జలపాతం పై నుంచి వరద నీరు,జలపాతంల వద్ద పర్యాటకుల సందడిగా మారింది జిల్లా వ్యాప్తంగా ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి చెరువులు, కుంటలు నిండీ పొంగి పొర్లుతున్నాయి.



# చిన్న ఘనపూర్ లో తల్లిపాల వారోత్సవాలు...





మెదక్, (గౌతమ్ న్యూస్): కొల్చారం మండలం చిన్నగనాపూర్ అంగన్వాడి 3 వ సెంటర్ టీచర్ రాజమణి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం రాజలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించడం జరిగింది. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపు కచ్చితంగా ముర్రుపాలు తాగిస్తే దివ్య ఔషదం గా పనిచేస్తాయని, ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలనీ, డబ్బా పాలు ఇవ్వడం చేయకూడదని,ఏడవ నెల నుండి తల్లిపాలతో పాటుగా అదనపు ఆహారం అందించాలను తెలిపారు. రెండు సంవత్సరాల వరకు కూడా తల్లిపాలు ఇవ్వాలి. తల్లి పాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకి మధ్య సత్సంబంధం నెలకొంటుందనీ, బిడ్డ మరియు తల్లి ఆరోగ్యానికి శ్రేయస్కరమని,పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వడం వలన రొమ్ము క్యాన్సర్ నుండి ప్రమాదం తప్పుతుందనీ,బిడ్డ ఎదుగుదల బాగుంటుంది.కాబట్టి గర్భిణీ స్త్రీలు ,బాలింతలకు వారి కుటుంబ సభ్యులకు తప్పకుండా తల్లిపాల ఆవశ్యకత గురించి తెలియజేయాలని అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం లకు, ఆశ వర్కర్లకు సూచించడం జరిగింది. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత లేకుండా పౌష్టిక ఆహారం తీసుకోవాలను, కౌమారదశ వయసు నుండే మంచి పోషకాహారం తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో తల్లిగా మారినప్పుడు ఇలాంటి రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉండగలుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్లు రాజమణి, భాగ్యమ్మ, పద్మ, చిన్న ఘనపూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు , పంచాయతీ కార్యదర్శి మండల అధికారులు, గర్భిణీలో తదితరులు పాల్గొన్నారు.



# పాఖాల సరస్సులో పరవళ్లు తొక్కటానికి సిద్దమైన గంగమ్మతల్లి

### పూజలు నిర్వహించిన కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధితక్కళ్లపెల్లి రవీందర్ రావు పార్టీ శ్రేణులు...





నర్సంపేట (గౌతమ్ న్యూస్): వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం పాఖాల సరస్సు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు సరస్సులోకి వరద నీరు చేరటంతో చెరువు నిండు కుండల దర్శనమిస్తోంది, నిత్యం రెండు పంటల దాదాపు 50 వేల ఎకరాల వరి సాగుకు నీరందించే చెరువు.గత ఇరవై సంవత్సరాలనుండి వర్షాకాలంలో ఖరీఫ్ పూర్తి ఆయకట్టు పంటకు సమృద్ధిగా నీరు సరస్సులోకి నీరు 24 అడుగులకు చేరుకోగానే మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించటం ఆనవాయితీ, ఈ రోజు పాఖాల సరస్సు వద్దకు చేరుకొని (డీసీసీ) కాంగ్రేస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సరస్సు వద్దకు చేరుకొని తోలుత కట్టపై నున్న మైసమ్మ తల్లికి పూజలు నిర్వహించి అక్కడి నుండి నేరుగా సరస్సులోని గంగమ్మతల్లి పరవళ్లు తొక్కే (మత్తడి ) ప్రాంగణానికి వెళ్లి తమ పార్టీ శ్రేణులతో కలిసి పూలు, పసుపు, కుంకుమ అర్పించి పూజలు చేపట్టారు, అనంతరం ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షా కాలం ఆసన్నమైందంటే దాదాపు 50 వేల ఎకరాల రైతాంగం చూపంతా చెరువు వైపే ఉంటుంది, ఈ చెరువు నిండితేనే రెండు పంటలు సాగావుతాయని ఎదురు చూడటం ఆనవాయితీ, అదే విధంగా సరస్సులో నీరు మత్తడి పోసే దశకు చేరగానే ఆయకట్టు రైతాంగం రెండు పంటలు పండించి సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సరస్సులోని గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించటం కూడా అన్నావాయితిలో భాగమే అన్నారు, అదే విధంగా నర్సంపేట నియోజకవర్గ శాసన సభ సభ్యులు దొంతి మాధవ రెడ్డి ఈ పాఖాల సరస్సు ప్రాంతాన్ని పర్యాటాక ప్రాంతంగా అభివృద్ధి చేయటానికి విజన్ తో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ కాంగ్రేస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎల్డి శ్రీనివాస్, అయోధ్య నగర్ గ్రామ అధ్యక్షులు, గుండ్ల యాకయ్య, మాజీ వార్డు సభ్యులు పొనుగోటి ప్రవీణ్,ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలం వ్యాప్తంగా భారీ వర్షం

### తూర్పుగూడెం లోలెవెల్ బ్రిడ్జి పైనుండి ఉధృతంగా వరద నీరు ప్రవాహం



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): మంగళవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుంది. టేకులపల్లి మండలలో భారీ వర్షం కురవడంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలు మండలంలో వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. తూర్పు గూడెం నుండి స్టేషన్ బేతంపూడి వెళ్లే మార్గంలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఈ మార్గం గుండా సుజాత నగర్ వెళ్లే ప్రయాణికులకు కొత్తగూడెం నుండి సుజాతనగర్ వెళ్ళవలసి వస్తుంది రాకపోకలకు వెళ్లే ప్రయాణికులకు సుమారు 15 కిలోమీటర్లు పెరుగుతుందని ప్రజలు వ్యక్తపరుస్తూ వెనుతిరిగి వెళ్లారు పలు పంచాయతీలో ఉన్న చిన్న చిన్న వాగులు సహితం కూడా ఈ భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తద్వారా వాహనదారులు ఇబ్బందులకు గురి అయినారు ఇటు రోజువారి కూలీలు కూడా భారీ వర్షాలు కారణంగా ఇబ్బంది పడుతున్నారు.

# ఏకలవ్య పాఠశాలను, అకస్మికంగా సందర్శించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

### విద్యార్థుల కు కావలిసిన వసతులు ఏర్పాట్లు చేయాలని ఆదేశం



బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా, బయ్యారం,మండలంలోని నామాలపాడు లో ఏకలవ్య పాఠశాలను ఇల్లందు శాసన సభ్యులు ఆకస్మికంగాసందర్శించి తనిఖీ చేశారు. విద్యార్థిని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని అక్కడి అధికారులను ఆదేశించారు. అక్కడున్నటువంటి విద్యార్థుల వివరాలు వారికున్నటువంటి వసతుల విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. పాఠశాలలో పిల్లలకు పెట్టేటువంటి భోజనం ను పరిశీలించడం జరిగింది. పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి, వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు వచ్చేటువంటి పరిస్థితి ఉంది కాబట్టి మెనూ సక్రమంగా పాటించాలి. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య పరీక్షలు



నిర్వహిస్తూ కంటికి రెప్పలా పిల్లలను కాపాడుకోవాలని తెలియజేయడం జరిగింది. పాఠశాలకు నీటి వసతులను కూడా పరిశీలించడం జరిగింది. అక్కడున్నటువంటి పరిస్థితుల వల్ల నీరు సక్రమంగా లభ్యమవ్వట్లేదని తెలుసుకున్న ఎమ్మెల్యే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీజ ని, మిషన్ భగీరథ ఏఈ ని తెలుసుకొని మిషన్ భగీరథ ద్వారా వచ్చేటువంటి నీటిని ఏకలవ్య పాఠశాలకు సప్లై చేసే విధంగా ఒక సంపును ఏర్పాటు చేసుకొని తద్వారా నీటిని పాఠశాలకు దంపు చేసే విధంగా తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. మండలంలోని అధికారులు తహశీల్దార్ బి.విజయ,ఇంచార్జి ఎంపీడీవో దైవాధీనం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్,ఎస్ఐ తిరుపతి కూడా ఈ పాఠశాలను పలుమార్లుగా సందర్శించి అక్కడున్నటువంటి పరిస్థితులను వాకబ్ చేస్తూ పిల్లలకు మెరుగైన సౌకర్యాలు ఏర్పడే విధంగా వారికి ఎటువంటి ఆటంకం కలుగకుండా ఉండేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిరియాల పెంట ఎంపీటీసీ ఎమ్మెల్యే అనుచరులు సనప సోమేశ్, , డోర్నకల్ నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ సీతారాం రెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు బత్తిని రామమూర్తి గౌడ్ మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్, నామాలపాడు మాజీ సర్పంచ్ కిరణ్, నామలపాడు మాజీ ఉపసర్పంచ్ మంద నాగరాజు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూనియన్ పబ్లిక్ సర్వీస్ 41 లో లేబర్ ఇన్ఫోర్స్ మెంట్ లో ఎంపికైన ఆంగోత్ ఆనంద్

నర్సంపేట (గౌతమ్ న్యూస్): నర్సంపేట పట్టణం 8వార్డ్ రిజిస్టార్ కార్యాలయం పరిధిలో నివాసం ఉంటున్న ఆంగోత్ అరుణ -భద్రయ్య ల కుమారుడు ఆనంద్ అంగోత్ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇటీవల ప్రకటించిన( 41)లేబర్ ఇన్ఫోర్స్ మెంట్ అధికారు ల ఫలితాలో ఎంపిక అయినట్లు యు పి ఎస్ సి ప్రకటించింది .చెన్నరావుపేట్ మండలం బోజేర్వు గ్రామ లంబాడా గిరిజన తెగ అంగోత్ అరుణ -భద్రయ్య లకు ఇద్దరు కుమారులు మొదటి





కుమారుడు సంతోష్ ,రెండవ కుమారుడు ఆనంద్ అంగోత్. ఉద్యోగ రీత్యా నర్సంపేట పట్టణం లో స్థిరపడ్డారు మొదటి నుండి చదువులో రాణిస్తున్న ఆనంద్ అంగోత్ భారత దేశ వ్యాప్తంగా జరిగిన ఈ పోటీ పరీక్ష లో (41) మంది ఎంపికైన వారిలో ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్ర పరిధి నుండి ఒక్కరు మాత్రమే ఉండటం విశేషం.ఢీల్లీ నుండి 5గురు ,మధ్యప్రదేశ్ నుండి ఇద్దరు ,ఉత్తరప్రదేశ్ నుండి 11,పశ్చిమ బెంగాల్ నుండి ఇద్దరు ,హరియాణా నుండి 5గురు ,రాజస్థాన్ నుండి 7గురు ,మహారాష్ట్ర నుండి 3గురు ,ఒరిస్సా నుండి ఇద్దరు ,తెలంగాణ ,ఛత్తిస్ ఘడ్ ,గుజరాత్ ,తమిళనాడు లనుండి ఒక్కరు ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరు లేరు తెలంగాణ నుండి ఎంపికైన ఆనంద్ అంగోత్ అల్ ఇండియా ఎస్టి రిజర్వ్ క్యాటగిరి మొదటి ర్యాంక్ ఉండటం మరో విశేషం ఆనంద్ అంగోత్ తండ్రి భద్రయ్య అగోత్ చెన్నరావుపేట్ మండలం ఎల్లాయి గూడెం హెడ్ మాస్టర్ కాగా తల్లి అరుణ వరంగల్ ఎంజిఎం నందు అలాగే అన్న సంతోష్ ఆంగోత్ జాతీయ ఖనిజ అధివృద్ధి సంస్థ లో మైనింగ్ ఇంజనీర్ గా పనిచేస్తున్నారు .వీరి బాబాయ్ డాక్టర్ మోహన్ పిల్లల వైద్య నిపుణులు గా ఉన్నారు నర్సంపేట మాంటిస్సోరి ,బిట్స్ స్కూల్ 10వరకు ఇంటర్ నారాయణ లో ,వీఎన్ఆర్ జ్యోతి లో ఇంజనీరింగ్ ,ఎన్ఐటి వరంగల్ లో ఎంబిఏ పూర్తిచేశారు .టిసిఎస్ లో సాఫ్ట్ వేర్ గా అనతరం చెన్నై లో పెట్రోలియం కార్పోరేషన్ లో అధికారి పనిచేస్తూ 2022లో వెలువడిన ప్రకటన ద్వారా 2023రాత పరీక్ష ,ఇటీవల జూన్ లో మౌఖిక పరీక్ష కు హాజరయ్యారు ఒక పక్క ఉద్యోగం చేస్తూ దొరికిన సమయం లో ఆన్లైన్ ద్వారా ప్రిపేర్ అవ్వడం జరిగింది 3నుండి 6జిల్లాలకు కేంద్ర కార్మిక శాఖ లో కార్మికుల సంక్షేమ కోసం అధికార హోదా పోస్ట్ లో ఎంపిక కావడం తో కుటంబం లో ఆనందం వెల్లివిరుస్తుంది.గిరిజన సంఘాలు అబినందనలు తెలిపారు

# జర్నలిస్టులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డులు అందించాలని

మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టులకు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా అనేక కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ, నిత్యం ప్రజల్లో మమేకమై ప్రజల సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకవెళ్తూ, తెలంగాణ రాష్ట్రంలోనే మా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పంతో మా యొక్క వృత్తి ధర్మాన్ని, ప్రభుత్వా అధికారులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నాము. గత కొంతకాలంగా ప్రభుత్వ అధికారులతో పాటు జర్నలిస్టులకు ప్రోత్సహంగా అందించే అవార్డులు అందించడం లేదు. కనుక ఎటువంటి యూనియన్ సంఘాలతో సంబంధాలు లేకుండా ఈ పంద్రాగస్టు దినోత్సవ వేడుకల్లో కొంతమందికి ప్రోత్సాహం కొరకు అవార్డులు ప్రకటించాల్సిందిగా మహబూబాబాద్ జిల్లాలో పనిచేస్తున్నటువంటి మాలాంటి సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డులు అందించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్నే సుమన్, జంగిలి మధు, నూకల యశ్వంత్, ఇరుకుళ్ళ శివరామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలి

### మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్



నర్సంపేట(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై తొలి దళిత బహుజన వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాటం సమితి మోకు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట మండలం సర్వాపురం గ్రామం లో జిల్లా కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పాపన్న గౌడ్ ఏర్పాటు కోసం స్థలం జీఓ జారీ చేసి సేకరించి ఏర్పాటు చేయలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ నెల 18 లోపు పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేసి అధికారికంగా అక్కడనే జయంతి కార్యక్రమం నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు రాజ్యాధికారం తోనే సామాజిక న్యాయం జరుగుతుందని నిరూపించిన వీరుడు పాపన్న గౌడ్ అని ఆయన అభివర్ణించారు. ఈ నెల 18 నుండి 25 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రాలలో గౌడ సంఘాల నాయకులు, ప్రజలు బహుజన వర్గాలతో కలిసి పెద్ద ఎత్తున నిర్వహించాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ జాతీయ ప్రచార కార్యదర్శి గుల్లపెల్లి ఉమేందర్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి జునూరి నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, మండల కార్యదర్శి గంధసిరి సాంబరాజు గౌడ్, చెన్న రావు పేట మండల అధ్యక్షులు గోడిశాల మల్లయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, ఊడ్గుల సునీల్ గౌడ్, దొమ్మటి సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బీమా లబ్ధి



నర్సంపేట(గౌతమ్ న్యూస్): స్థానిక నర్సంపేట పట్టణం యందు ఈరోజు తేదీ ఆగస్టు 07-2024 బుధవారం రోజున బి.ఓ రోడ్డు పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార సంఘం పరిమిత నర్సంపేట అధ్యక్షులు కక్కెర్ల రమేష్ ఆధ్వర్యంలో సమితి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబానికి పొదుపు మరియు బీమా లబ్ధి నగదు రూపాయలు ఇవ్వడం జరిగింది. సంఘం సభ్యులుగా సంజయ్ గాంధీ నగర్ నివాసితులు నిమ్మన బోయిన ప్రసాద్ (34) కొనసాగుతూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నామిని భార్య రజిత ఇద్దరు కూతుర్లకు సంఘం తక్షణ సహాయం దహన సంస్కరణ నిమిత్తం, పొదుపులు, బీమా లబ్ధిలు మొత్తం ? 62,500 రూపాయలు నగదు రూపంలో సమితి అధ్యక్షులు సిహెచ్ కొమురయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని సంఘం అధ్యక్షులు పాలకవర్గం సమావేశం సమక్షంలో మృతుని కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కక్కర్ల రమేష్ , ఉపాధ్యక్షులు పొదిల రామచందర్ ,పాలకవర్గం సభ్యులు మహదేవుని జగదీష్, కల్వచర్ల వాసుదేవా చారి, శేర్ల శ్రీనివాస్, బోయిని మహేష్, ఏదురబోయిన రామస్వామి, గౌడిశాల గిరినాథ్, కందగట్ల సారంగపాణి, ఫస్తం కృష్ణ, ఎర్రబెల్లి రాజకుమార్, ఫస్తం ఎల్లస్వామి, ఘణకులు గోరంటల రమేష్ లు పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 330వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా , రంగంపేటకు చెందిన క్రీ.శే మునిగాల యేషెందెర్ - మునిగాల లక్ష్మి దంపతుల కుమారుడు యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ కీలక సభ్యుడు , వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ బాయ్స్ కళాశాలలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న " మునిగాల రాంప్రసాద్ " సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 330వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రభాకర్ , పులి కిరణ్ కుమార్ , ముద్దు రాజశేఖర్ , మునిగాల రాంప్రసాద్ , చావర్య అశోక్ కుమార్ , కుమ్మరి సాయి చరణ్ , ఇమ్మడి శివ కుమార్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గోన్నారు.

## ఉమ్మడి విశాఖ జిల్లా నేతలతో జగన్ భేటీ



పాడేరు నియోజకవర్గ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో మాజీ సీఎం, వైసీపీ చీఫ్ జగన్ సమావేశం అయ్యారు. అరుకు, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులను కలుసుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చంద్రబాబు తన నైజాన్ని చూపిస్తున్నాడని.. అధర్మ యుద్ధంచేసే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. డబ్బుతో ప్రలోభ పెట్టాలని చూస్తున్నారని.. రాజకీయాల్లో విలువలను మరింత దిగజారుస్తున్నారన్నారు. విలువులు, విశ్వసనీయతతో కూడిన రాజకీయాలే చిరస్థాయిగా ఉంటాయన్నారు జగన్. తన జీవితంలో తాను విలువలకు, విశ్వసనీయతకు కట్టుబడి ఉన్నానన్నారు.

## షేక్ హసీనా పార్టీ నేతలే టార్గెట్!



ఢాకా: బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ కోటాకు వ్యతిరేకంగా చేస్తున్న అల్లర్లు కొనసాగుతున్నాయి. నిరసనకారుల అల్లర్లు తీవ్ర హింసాత్మకంగా మారటంతో ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి.. తన సోదరితో కలిసి భారత్‌కు వచ్చారు. అయితే ఆమె భారత్ చేరిన తర్వాత నుంచి నిరసనకారులు షేక్‌హసీనా పార్టీ నేతలను టార్గెట్ చేసి దాడులు మరింత తీవ్రం చేసినట్లు స్థానిక మీడియా పేర్కొంటోంది. దేశవ్యాప్తంగా షేక్‌హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ నేతలు, కార్యకర్తల ఇళ్లు, వ్యాపార సంస్థలను ధ్వంసం చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలినట్లు స్థానిక మీడియాలో వెల్లడిస్తోంది. దేశ రాజధాని ఢాకాకు 100 కి.మీ దూరంలోని కొమిల్లా నగరంలో మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిరసనకారులు నిప్పుపెట్టారు. మంగళవారం ఎంపీ షఫీకుల్ ఇస్లాం షిముల్ ఇంటికి ఆందోళనకారులు గుంపు నిప్పు పెట్టడంతో నలుగురు వ్యక్తులు మరణించారు. ఇంట్లో, బాల్కనీల్లో మృతదేహాలు లభ్యమయ్యాయి. మంగళవారం ఢాకాలోని అవామీలీగ్ పార్టీ కార్యాలయాలకు నిసరనకారులు నిప్పుపెట్టి ధ్వంసం చేశారు. దేశవ్యాప్తంగా షేక్ హసీనా పార్టీ నేతలు, మైనార్టీలైన హిందువులే లక్ష్యంగా దాడులకు తెగపడ్డారు. సోమ, మంగళవారం సుమారు 97 ప్రాంతాల్లో మైనార్టీలకు సంబంధించిన ఇళ్లు, షాప్‌లపై నిరసనకారులు దాడులు జరిగినట్లు బంగ్లాదేశ్ హిందూ బౌద్ధ క్రైస్తవ ఐక్యతా మండలి ప్రధాన కార్యదర్శి రాణా దాస్‌గుప్తా పేర్కొన్నారు. దక్షిణ బాగర్‌హాట్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిపై తీవ్రంగా దాడి చేయటంతో చికిత్స పొందుతూ మరణించినట్లు స్థానిక ఆసుపత్రి అధికారి తెలిపారు. ఖుల్నా డివిజన్‌లోని జబీర్ ఇంటర్నేషనల్ హోటల్‌కు నిరసనకారులు నిప్పుపెట్టిన ఘటనలో 24 మంది సజీవదహనం అయ్యారు. ఈ హోటల్ జషోర్ జిల్లా అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి షాహిన్ చక్లాదర్‌కు చెందినది. మృతదేహాలు హోటల్‌లోని వేర్వేరు అంతస్తుల్లో పడి ఉన్నాయని ఖుల్నా ఫైర్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ మమున్ మహమూద్ వెల్లడించారు. ఇప్పటివరకు జరిగిన నిరసనల్లో మొత్తం 440 మంది మరణించగా.. షేక్ హసీనా అవామీ లీగ్ పార్టీకి చెందిన నేతలు 20 మంది ఉ?న్నట్లు స్థానిక మీడియా పేర్కొంటోంది. మరోవైపు.. షేక్ హసీనా దేశం విడిచివెళ్లిపోవటంతో మంగళవారం బంగ్లాదేశ్ పార్లమెంట్‌ను రద్దు చేశారు. నోబెల్ విజేత ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తారని మహ్మద్ షహబుద్దీన్ ప్రకటించారు. ఆయన ఆర్మీ, విద్యార్థి నాయకులతో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 'డాక్టర్ ముహమ్మద్ యూనస్ చీఫ్‌గా నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించాము'అని అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

## రఘురామపై సుప్రీంకోర్టు సీరియస్



ఢిల్లీ: ఉండి నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టును డిక్టేట్ చేయవద్దని జస్టిస్ సంజీవ్ కన్నా ధర్మాసనం రఘురామపై సీరియస్ అయ్యింది. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఉన్న కేసులను వేగంగా విచారించాలని రఘురామ తరఫు న్యాయవాది కోరారు. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ట్రయల్ కోర్టులను తాము కంట్రోల్ చేయలేమని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులపై కేసులను వేగవంతంగా విచారించాలని తాము గతంలో ఇచ్చిన ఆదేశాలు అమలు అవుతాయని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇదే సమయంలో డిశ్చార్జ్ పిటిషన్లు ఎందుకు అవుతున్నాయో, వాటి వివరాలు ఏవీ తమకు తెలియదని వ్యాఖ్యానించింది. అలాగే, అన్ని విషయాలు క్షుణ్ణంగా పరిశీలించేందుకు ట్రయల్ కోర్టులు ఉన్నాయి. ప్రతీ దాన్ని మేము కంట్రోల్ చేయాలంటే వందల కేసులు ఉంటాయని తెలిపింది. కోర్టును డిక్టేట్ చేయవద్దని రఘురామపై సీరియస్ అయ్యింది. విచారణ సందర్భంగా రఘురామపైనే సీబీఐ కేసులు ఉన్నాయని సీనియర్ అడ్వకేట్ జనరల్ నిరంజన్ రెడ్డి సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. బ్యాంకులను మోసం చేసిన కేసులో రఘురామ ముద్దాయి అని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో కేసుల విచారణను ట్రయల్ కోర్టులే చూసుకుంటాయని జస్టిస్ సంజీవ్ కన్నా ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం, తదుపరి విచారణను నవంబర్‌కు వాయిదా వేసింది.


## అనర్హత వేటుపై ప్రధాని మోదీ రియాక్షన్...
## 'సవాళ్లను ఎదుర్కోవడం నీ నైజం...'



పారిస్ ఒలింపిక్స్‌లోభారత రెజ్లర్ వినేశ్ ఫోగాట్ మహిళల 50 కేజీల కేటగిరీలో ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ క్రమంలో భారత జట్టుకు మరో పతకం ఖాయం అయిందని అందరూ భావించారు. కానీ భారత్‌కు ఊహించని షాక్ తగిలింది. ఫైనల్ చేరుకున్న రెజ్లర్ వినేశ్ ఫోగాట్ పై అనర్హత వేటు పడింది. 50 కేజీల విభాగంలో పోటీ చేస్తున్న ఆమె 100 గ్రాములు అధిక భరువు ఉండటంతో అనర్హురాలిగా ప్రకటించినట్లు తెలుస్తుంది. అయితే వినేశ్ ఫోగాట్ డిస్‌క్వాలిఫై అయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. వినేశ్, నువ్వ చాంపియన్లకే చాంపియన్ అంటూ ఆయన ఎక్స్ అకౌంట్‌లో కామెంట్ చేశారు. "వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్! నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ ఎంతో బాధించింది. దీన్ని వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ, ఈ బాధ నుంచి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం" అని మోదీ భరోసానిచ్చారు. వినేశ్ విషయంలో భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో ప్రధాని మోదీ ఫోన్లో మాట్లాడారు. అసలు ఏం జరిగిందో ఆయన అడిగి తెలుసుకున్నారు. అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం వద్ద తమ నిరసన వ్యక్తం చేయాలని పీటీ ఉషను మోదీ కోరినట్లు తెలుస్తోంది.

# చేనేత కార్మికుల్ని సన్మానించిన పోపా!

## పోపా ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం!



పరకాల,(గౌతమ్ న్యూస్): జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికులను పరకాల పద్మశాలి సేవా సంఘం,పరకాల పోపా సంయుక్త ఆధ్వర్యంలో బుదవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్వీట్లు పంపిణి చేశారు.పరకాల పోపా అధ్యక్షులు డాక్టర్ పోతని రాజేశ్వర ప్రసాద్ నేతృత్వంలో వెల్లంపల్లి,పరకాల శ్రీనివాస చేనేత సొసైటీల చేనేత కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పరకాల పోపా అధ్యక్షులు డాక్టర్ పోతాని రాజేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ముందుగా చేనేత కార్మికులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా మానవుని మానప్రాణాలకు కవచంగా దుస్తులను నేసినటువంటి ఒక గొప్ప చరిత్ర చేనేత కార్మికులదని పోతాని కొనియాడారు.పద్మశాలి వంశానికి చెందిన చేనేత కార్మికులు చాలా కష్టపడుతూ పోగు పోగును జోడించి దుస్తుల్ని తయారు చేసినటువంటి ఒక గొప్ప ఘనత పద్మశాలి సామాజిక వర్గానికే దక్కిందని పోతాని అన్నారు.ప్రజల మానప్రాణాలకు కవచకుండలంగా ఉండటానికి దుస్తులను తయారు చేస్తున్న పద్మశాలీ చేనేత కార్మికులు ఇప్పటికి దీన స్థితిలో ఉండటం విచారకరమని పోతాని రాజేశ్వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర,ప్రభుత్వాలు చేనేత కార్మికుల దినోత్సవాలను జరుపి చేతులు దులుపుకోవడం కాకుండా చేనేత కార్మికుల వేతలను పరిగణలోకి తీసుకొని ఆదుకోవాలని పోతాని డిమాండ్ చేశారు.ఖాయిలాపడిన చేనేత కార్మికుల సహకార సంఘాలను పునరుద్దరించి ఎన్నికలు జరుపాలని పోతాని కోరారు. చేనేత కార్మికులకు చేతినిండా పనికల్పించాలని,చేనేత కార్మికులు నేసినటువంటి వస్త్రాలను ప్రభుత్వము తగిన ధరలు చెల్లించి కొనుగోలు చేయాలని పోతాని కోరారు.అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు వారంలో ఒకరోజు చేనేత కార్మికులు నేసినటువంటి వస్త్రాలను ధరించే విధంగా చట్టాలను తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.పరకాల నియోజకవర్గం పరిధిలోని చేనేత కార్మికులకు అవసరమైన ఆరోగ్యపరమైన సమస్యలు పరిష్కరించడానికి తమ లలితా నర్సింగ్ హోం హస్పిల్ ద్వారా కృషి చేస్తానని డాక్టర్ పోతాని రాజేశ్వరప్రసాద్ హామీ ఇచ్చారు.ఈ మేరకు చేనేత కార్మికులకు హెల్త్ కార్డులు జారీ చేశామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మార్త బిక్షపతి, సీనియర్ జర్నలిస్టు,పద్మశాలి సేవా సంఘం మాజీ అధ్యక్షులు మెండు రవీందర్,శ్రీనివాస చేనేత సొసైటీ చైర్మన్ మంత్రి రాజేందర్,పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు,పోపా ఉపాధ్యక్షులు కొమాకుల రాజేందర్,ప్రచార కార్యదర్శి రాచర్ల శ్రీధర్,పద్మశాలి సంఘం రూరల్ అధ్యక్షులు ఐతే సాంబయ్య,వేల్లంపల్లి సొసైటీ చైర్మన్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజధానికి మల్లన్న సాగర్ నీళ్లు..

## ప్రాజెక్టు నుంచి 15 టీఎంసీలు తెచ్చేలా ప్లాన్
## హైదరాబాద్‌లో తాగునీటికి10 టీఎంసీలు
## ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌తో పాటు
## మూసీ నది ప్రక్షాళనకు 5 టీఎంసీలు
## ప్రాజెక్టుకు 5,560 కోట్లు కేటాయిస్తూ జీవో
## రెండేళ్లలో పూర్తి చేయాలని సర్కారు లక్ష్యం



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ మహా నగరానికి భవిష్యత్తులో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా మల్లన్న సాగర్ నుంచి నీటిని తరలించే పనులకు సర్కారు పచ్చజెండా ఊపింది. ఇప్పటికే నగరంలో తాగునీటి అవసరాల కోసం గోదావరి మొదటి దశ ద్వారా 163 ఎంజీడీల(మిలియన్ గ్యాలన్స్ పర్ డే) నీరు సరఫరా చేస్తుండగా.. ఇప్పుడు రెండో దశ నీటిని తరలించేందుకు సన్నద్ధమవుతోంది. ఇందు కోసం రూ.5,560 కోట్లను కేటాయిస్తూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ మంగళవారం ఉత్తర్వులిచ్చారు. ఈ పథకం కింద 15 టీఎంసీల నీటిని తరలించనున్నారు. దీని ద్వారా నగరానికి తాగునీటిని తరలించడంతోపాటు మూసీ నది మీద నిర్మించిన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ జలాశయాలను పునరుజ్జీవింప చేయనున్నారు. ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం వరకు వాటర్‌బోర్డు భరిస్తుండగా.. 60శాతం నిర్మాణ సంస్థ భరించాల్సి ఉంటుంది. ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### 2030 అవసరాలను దృష్టిలో పెట్టుకుని..

ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం వివిధ జలాశయాల నుంచి 580-600 ఎంజీడీల నీటిని సరఫరా చేస్తున్నారు. 2030 అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో 170 ఎంజీడీల నీటిని తరలించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గోదావరి నుంచి 30 టీఎంసీల నీటిని వాడుకునే వెసులుబాటు ఉండటంతో అదనపు జలాల కోసం రెండోదశ పనులు చేపట్టాలని నిర్ణయించింది. 2030 వరకు హైదరాబాద్ తాగునీటి అవసరాలు 750 ఎంజీడీలకు పెరుగుతాయని సర్కారు అంచనా వేసింది. 2050 నాటికి ఇది 1014 ఎంజీడీలకు చేరుతుందని, అందులో భాగంగానే మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీటిని తరలించే ప్రాజెక్టుకు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని అధికార వర్గాలు తెలిపాయి.

### మల్లన్నసాగర్ నుంచి తరలింపు ఇలా..

గోదావరి తొలి దశ ప్రాజెక్టు కింద నగర ప్రజల తాగునీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలికి ఇప్పటికే ఏటా 10 టీఎంసీల నీరు తరలిస్తున్నారు. తాజాగా రెండో దశ పనుల ద్వారా 50 టీఎంసీల సామర్థ్యం కలిగిన మల్లన్న సాగర్ నుంచి ఏటా 15 టీఎంసీల నీటిని తరలించనున్నారు. ఇందులో 10 టీఎంసీలు తాగునీటి అవసరాలకు.. మిగిలిన 5 టీఎంసీలు జంట జలాశయాల పునరుజ్జీవం, మూసీ ప్రక్షాళన కోసం వినియోగిస్తారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను వ్యాప్కోస్ సంస్థ సిద్ధం చేసింది. ఇందులో భాగంగా మల్లన్న సాగర్ నుంచి శామీర్‌పేట వద్ద గల ఘన్‌పూర్ వరకు 3,600 ఎంఎం వ్యాసం కలిగిన భారీ పైపులైన్ నిర్మించనున్నారు. అక్కడి నుంచి జంట జలాశయాలకు చేరేవిధంగా ఓ పైపులైన్.. నగర తాగునీటి అవసరాల కోసం మరో పైపులైన్ నిర్మిస్తారు.

### ఘన్‌పూర్ నుంచి నగరానికి..

ఘన్‌పూర్‌లో 780 ఎంఎల్‌డీల నీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించనున్నారు. అక్కడి నుంచి 2400 ఎంఎం వ్యాసం కలిగిన పైపులైన్ ద్వారా 10 టీఎంసీలను నగరానికి తరలించనున్నారు. గోదావరి జలాలను ఫేజ్-1 కింద ఇప్పటికే ఘన్‌పూర్ నుంచి మూడు రింగ్ మెయిన్ పైపులైన్లు ఏర్పాటు చేసి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలకు అందిస్తున్నారు. ఒక రింగ్ మెయిన్ బిట్స్ పిలానీ మీదుగా సైనిక్‌పూరి ప్రాంతానికి గోదావరి జలాలను తరలిస్తుండగా.. రెండో రింగ్ మెయిన్ కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి మీదుగా లింగంపల్లికి.. మూడో రింగ్ మెయిన్ నుంచి ఔటర్ వెంట పటాన్‌చెరు మీదుగా కోకాపేట ప్రాంతానికి గోదావరి జలాలను తరలిస్తున్నాయి. అయితే ఫేజ్-2 ప్రాజెక్టులో భాగంగా ఘన్‌పూర్ నుంచి నాలుగో రింగ్ మెయిన్ పైపులైన్‌ను 40 కి.మీ. మేర ముత్తంగి వరకు వేయనున్నారు. దీనిని ఇప్పటికే ఉన్న రింగ్ మెయిన్లకు అనుసంధానం చేస్తారు. దీంతో కోకాపేట, కొల్లూరు, ఐటీ కారిడార్ ప్రాంతానికి నేరుగా గోదావరి జలాలు అందనున్నాయి.

### జంట జలాశయాలకు తరలింపు ఇలా..

ఘన్‌పూర్ నుంచి 2200ఎంఎం వ్యాసం కలిగిన పైపులైన్‌ను ఔటర్ అవతలి భాగం నుంచి ముత్తంగి, కొల్లూరు, ఇంద్రారెడ్డి కాలనీ, జన్వాడ మీదుగా జన్వాడ-ఖానాపూర్ మధ్యలో నుంచి ఉస్మాన్‌సాగర్ వరకు నిర్మిస్తారు. ఈ పైప్‌లైన్ దాదాపు 58కి.మీ. మేర ఉంటుంది. ఉస్మాన్‌సాగర్‌లో గోదావరి జలాలు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత హిమాయత్ సాగర్‌లోకి వెళ్లేందుకు చర్యలు తీసుకుంటారు. జంట జలాశయాలు నిండిన తర్వాత మూసీ నదిలోకి నీటిని వదులుతారు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం ఉస్మాన్‌సాగర్ దిగువన 120ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్ పర్ డే), హిమాయత్‌సాగర్ దిగువన 70ఎంఎల్‌డీల సామర్థ్యం కలిగిన నీటి శుద్ధి కేంద్రాలను నిర్మించనున్నారు.

# ఈనెల 18 నుండి 25 వరకు పాపన్న గౌడ్ జయంతి వారోత్సవాలు జయప్రదం చేద్దాం



## ఈ నెల18 నుండి 25 వరకు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 374, వ జయంతి వారోత్సవాలు

నిర్మల్ (గౌతమ్ న్యూస్): నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యానగర్ లొ గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ పొలిట్ భ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ అధ్యక్షత వహించారు. ఈసమావేశంలో పలుతీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ నెల18 నుండి 25 వరకు సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ 374, వ జయంతి వారోత్సవాలను దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన ఎస్ సీ ,ఎస్ టీ, బీసీ మైనార్టీ ప్రజలను కలుపుకోని విగ్రహాలు ఉన్నావద్ద విగ్రహాల ముందు, లేని వద్ద పాపన్న గౌడ్ చిత్రపటాలను పెట్టి నివాళులు అర్పించి పాపన్న గౌడ్ చరిత్రను ప్రజలకు తెలియజేస్తూ జయప్రదం చేయాలన్నారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్ర మహాసభలను నిర్వహించాలని, దానికి జాతీయ కమిటీ నాయకులు ఏర్పాట్లు చేయాలి. తెలంగాణలోని అన్ని జిల్లాలలో నిర్మాణాన్ని చేపట్టి కొత్తనాయకత్వాన్ని చేర్చుకొని వారికి బాధ్యతలు ఇచ్చి రాష్ట్రంలో బలమైన సంఘంగా మోకుదెబ్బను ఏర్పాటు చేయాలి. పొలిట్ బ్యూరోసభ్యులు, జాతీయ నాయకులను తెలంగాణ లోని ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జిలుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలొ పాల్గొన్న పొలిట్ బ్యూరో సభ్యులు, జాతీయ కమిటీ నాయకులను ఈ క్రింది ఉమ్మడి జిల్లాలకు ఇంచార్జీలుగా వ్యవహరించడం జరుగుతుంది. అమరవేణి నర్సాగౌడ్ నిజమాబాద్, మహబూబ్ నగర్, రాగుల సిద్ధిరాములు గౌడ్, ఖమ్మం, కొండాపురం బాలరాజ్ గౌడ్, మెదక్, బాలేషం గౌడ్, రంగారెడ్డి , బాలసాని సురేష్ గౌడ్ హైదరాబాద్,కరీంనగర్ముత్యం నర్సింలు గౌడ్, నల్లగొండ,ఆనంతుల రమేష్ గౌడ్, వరంగల్, కేసరి ఆంజనేయులు గౌడ్, ఆదిలాబాద్, లకు ఇంచార్జిలుగా నియమించడం జరిగింది. ఈసమావేశంలో సిద్దిపేట, కామరెడ్డి, ఖమ్మం జిల్లాల అధ్యక్షులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొండగొని రవీందర్ గౌడ్, మంద రామారావు గౌడ్ లు పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక



## రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి..



రైతు ఆత్మహత్యలపై ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి హరీష్ రావు పలు కామెంట్స్ చేసారు. ముగ్గురు మంత్రులున్న జిల్లాలో నెలలో అయిదుగురు రైతుల ఆత్మహత్య ప్రయత్నాలా.. ఖమ్మం జిల్లాలో ఒక్క నెలలోనే అయిదుగురు రైతులు ఆత్మహత్యలకు ప్రయత్నించడం, ఇద్దరు మరణించడం తీవ్రమైన అంశంగా అయ్యన పేర్కొన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి సహా రాష్ట్ర కేబినెట్ లోని ముగ్గురు మంత్రులున్న జిల్లాలోనే రైతులకు ఈ దుస్థితి ఉందంటే.. రాష్ట్రంలో రైతుల తీరు ఎంత దారుణంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదంటూ ఆయన అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు రైతుల సమస్యలను తీర్చేందుకు ఏలాంటి సహాయం చేయకపోగా వారిని కొత్త సమస్యల్లోకి నెట్టివేస్తున్నదని., ఇది ఏమాత్రం క్షమార్హం కాదు అంటూ పేర్కొన్నారు. రైతులకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం మాటలకు పరిమితమయ్యిందని., రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని., ఖమ్మం జిల్లాలో రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించాలని., మరణించిన రైతు కుటుంబాలను ఆదుకోవాలంటూ ఆయన అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించి కనీసం వారి కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని., రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరగకుండా రైతులకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలంటూ హరీష్ రావు పేర్కొన్నారు.

## షేక్ హసీనా పార్టీ నేతలు, హిందువులే టార్గెట్..



### 29 మంది నేతల హత్య..

స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశం బంగ్లాదేశ్‌లో తీవ్ర హింసకు దారి తీసింది. విద్యార్థి నిరసనగా ప్రారంభమైన ఈ ఉద్యమం, చివరకు షేక్ హసీనా తన ప్రధాని పదవికి రాజీనామా చేసి, దేశం వదిలి పారిపోయేలా చేసింది. ప్రస్తుతం ఆర్మీ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ దేశ ఆర్మీ చీఫ్ చెప్పారు. ఇదిలా ఉంటే షేక్ హసీనా రాజీనామా చేసినా ఇప్పటికీ ఆ దేశంలో హింస చెలరేగుతూనే ఉంది. ముఖ్యంగా మైనారిటీలైన హిందువులపై ముస్లింమూకలు దాడులకు తెగబడుతున్నాయి. హిందువుల ఇళ్లు, గుడులపై దాడి చేయడమే కాకుండా మహిళలపై అకృత్యాలకు తెగబడుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే, ఒక్క హిందువులనే కాకుండా షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ నేతల్ని టార్గెట్ చేస్తూ విధ్వంసానికి తెగబడుతున్నారు. అవామీ లీగ్ కార్యకర్తలు, నేతల ఇళ్లను చుట్టుముట్టి నిప్పుపెడుతున్నారు. అందులో ఉన్న వారిని హత్య చేస్తున్నారు. రాజధాని ఢాకాకు 100 కి.మీ దూరంలోని కోమిల్లా నగరంలో మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిప్పుపెట్టారు. మంగళవారం ఎంపీ షఫీకుల్ ఇస్లాం షిముల్ ఇంటికి నిప్పుపెట్టడంతో నలుగురు మరణించారు. అవామీ లీగ్ పార్టీకి చెందిన 29 మంది నేతలు హత్య చేయబడ్డారు. ఢాకాలోని అవామీ లీగ్ ప్రధాన కార్యాలయానికి గుంపు నింపు పెట్టింది. బంగ్లాలోని హక్కుల సంఘాలు, దౌత్యవేత్తలు, హిందువులతో సహా మైనారిటీలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశాయి. షేక్ హసీనాకు సన్నిహితంగా ఉండే కొందరు హిందువులకు చెందిన వ్యాపారాలు, ఇళ్లపై దాడి జరిగింది. సోమ, మంగళవారాల్లో కనీసం 97 చోట్ల మైనారిటీ ప్రజల ఇళ్లు, దుకాణాలపై దాడులు, ధ్వంసం, లూటీలు జరిగాయని హిందూ బౌద్ధ క్రైస్తవ ఐక్యత మండలి ప్రధాన కార్యదర్శి రాణా దాస్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం కనీసం 10 హిందూ ఆలయాలపై దుండగులు దాడులు చేశారు. బంగ్లాదేశ్‌లోని దక్షిణ బాగర్‌హాట్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తి కొట్టి చంపబడ్డాడు. ఖుల్నా డివిజన్‌లోని జబీర్ ఇంటర్నేషనల్ హోటల్‌కు జనం నిప్పుపెట్టిన ఘటనలో 24 మంది మృతి చెందారు. ఈ హోటల్ జషోర్ జిల్లా అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి షాహిన్ చక్లాదర్ యాజమాన్యంలో ఉంది. మరోవైపు బంగ్లాదేశ్‌లో నోబెల్ విజేత ముహ్మద్ యూనస్ నేతృత్వంలో మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటు కాబోతోంది. ఆ దేశ అధ్యక్షుడు మహ్మద్ షహబుద్దీన్ సైన్యం, నేవీ, ఎయిర్ ఫోర్స్ అధిపతులు, విద్యార్థి నాయకులతో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## అందుకే నేత వస్త్రాలను ధరిస్తున్నాను..
## కీలక ప్రకటన చేసిన పవన్ కళ్యాణ్



చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక ప్రకటన విడుదల చేశారు. చేనేతకు జీవం పోయాలని ఆయన సూచించారు. దేశంలో అతిపెద్ద అసంఘటిత ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే రంగాల్లో చేనేత ఒకటి అని.. చేనేత ఒక కళాత్మకమైన పరిశ్రమ అంటూ చెప్పుకొచ్చారు. ఏపీలో ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెడన, పొందూరు, ఎమ్మిగనూరు, వెంకటగిరి చేనేత వస్త్రాలకు ప్రతీకలు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. చేనేత దినోత్సవం సందర్భంగా ఈ రంగంపై ఆధారపడ్డ ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత వస్త్రాలు అనే మాట ప్రజల్లో ఒక భావోద్వేగాన్ని నింపాయన్నారు. అలాంటి చేనేత రంగానికి జీవం పోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రాష్ట్రంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం కచ్చితంగా చేనేత పరిశ్రమకు, ఈ రంగంపై ఆధారపడ్డ నేతన్నలకు భరోసా ఇస్తుందని హామీ ఇచ్చారు. అదే విధంగా ప్రజలు సైతం ఈ రంగానికి ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కొన్ని సంవత్సరాల కిందటే చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని చెప్పినట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఆ క్రమంలోనే నేత వస్త్రాలను ధరిస్తున్నానని వెల్లడించారు. యువత, ఉద్యోగులు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరిస్తే ఈ రంగంపై ఆధారపడ్డవారికి ధీమా కలుగుతుందని పవన్ స్పష్టం చేశారు.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..
## ఎన్నికల్లో ముగ్గురు పిల్లలున్నా పోటీకి అర్హులే !



ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ఇవాళ అత్యవసరంగా ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఏపీలో సచివాలయం లో ఇవాళ అత్యవసరంగా ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. స్థానిక సంస్థలు, సహకార సంఘాల్లో ముగ్గురు పిల్లలుంటే పోటీకి అనర్హత నిబంధనను తొలగించేందుకు కేబినెట్ ఆమోదం తెలపడం జరిగింది. ఈ మేరకు బిల్లుకు ఆమోదం తెలిపింది ఏపీ కేబినెట్.. వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఇద్దరు పిల్లలే ఉండాలన్న నిబంధనను తప్పిస్తూ బిల్లు పెట్టనుంది చంద్రబాబు నాయుడు ప్రభుత్వం.. ఎన్నికల్లో ఈ నిబంధనను తప్పిస్తామని కూటమి హామీ ఇవ్వడం జరిగింది.. గత ప్రభుత్వంలోని ఎక్సైజ్ అవతవకలపై కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. ఇక 2014-19, 2019-24 ప్రభుత్వాల్లో ఎక్సైజ్ పాలసీలపై చర్చ జరిగింది.

# చేనేత మన వారసత్వం.. మానవాళి వస్త్ర నాగరికత



కంటికి ఇంపైన రంగురంగుల వస్త్రాలు, చీరలు, వాటిని నేసే నైపుణ్యం మన వారసత్వం, దేశానికి గర్వకారణం. చేనేత నిత్య సుందరం. నిత్య నూతనం. సంప్రదాయమే కాక, మారుతున్న అభిరుచులకి, జాతీయ అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకి అనుగుణంగా తమ కళను, నైపుణ్యాన్ని మార్చుకుంటూ వస్తున్నారు చేనేత కళాకారులు. ఆగస్ట్ 7 చారిత్రాత్మకమైన రోజు, 1905లో ఆ రోజు కలకత్తాలో స్వదేశీ ఉద్యమం ప్రారంభమైంది, విదేశీ వస్తు బహిష్కరణ చేస్తూ, చేనేత మొదలైన దేశీయ ఉత్పత్తులను తిరిగి పునరుద్ధరించి, ప్రజలు భారతీయ జాతీయతను పెంపొందించుకోవాలన్నదే స్వదేశీ ఉద్యమ ముఖ్య ఉద్దేశం. చేనేత పరిశ్రమకి ప్రభుత్వ చేయూతనందిస్తూ 2015 ఆగస్ట్ 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవం' గా ప్రకటించింది.

### చేనేత చరిత్ర

సింగారమనే దారంతో మగ్గంపై మమకారంతో నేసిన సిరిసిల్ల చీరలు. గొల్లభామ గోరంచు చీరలు, గద్వాల్ చీరలు, పట్టు పంచెలు, పోచంపల్లి పోగు చీరలు ,కొత్తపల్లి తువ్వాళ్ళు రాజోలీ రగ్గులు. వరంగల్ దర్రీలు వెంకటగిరి చేనేత వెలుగులు ధర్మవరం ధరల చీరలు మీ చేతి నుండి జాలువారిన చేనేత కళాఖండాలే మానవాళికి వస్త్రాన్ని అందించిన నాగరికత. ఆరు గజాల చీర నేసి అగ్గిపెట్టెలో అమర్చిన ఘనత వస్త్ర వైవిధ్యానికి, ఒడుపెరిగిన శ్రామికశక్తికి మమేకత. వస్త్ర వైభవానికి, నేతన్నల గౌరవానికి ప్రత్యేకత. భారత సంస్కృతీ సంప్రదాయాలకి నిలువెత్తు సమర్పిత స్వదేశీ ఉద్యమ చిహ్నంగా చరఖా నిలిచిపోయింది. స్వాతంత్ర్య ఉద్యమానికి ఖద్దరు ఇంధనమై ముందుకు సాగింది. చేనేత వృత్తి కాదు ఒక నినాదం.. మనం ధరించే వస్త్రం ఒక స్ఫూర్తి.. స్వదేశీ నినాదానికి ప్రతీక.. నలుమూలల ఎగిరే ఆత్మ గౌరవ పతాక..

### అగ్గిపెట్టెపై ఆరుగజాల చీర

అగ్గిపెట్టె ఇమిడిపోయే ఆరుగజాల చీరను నేసిన కళానైపుణ్యం నేతన్నది. ప్రపంచానికి మగ్గంపై నేసిన అద్భుతాలను పరిచయం చేసిన ఘనత భారతీయ నేతన్న సొంతం. తరతరాలుగా చేనేత కుటుంబాలలో వారసత్వ కళగా ఇది కొనసాగుతోంది. కుటుంబ సభ్యులంతా కలిసి మగ్గాల మీద బట్ట నేస్తుండడం మనకు కనిపిస్తుంది. ప్రముఖ చేనేత కేంద్రాలలోని గ్రామాలలో, మొత్తం గ్రామప్రజలంతా నేతపనిలో నిమగ్నమై ఉంటారు. భారత దేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలు ఉన్నాయని అంచనా. ఉపాధి విషయంలో వ్యవసాయం తరువాత చేనేతది రెండవ స్థానం, కుటీర పరిశ్రమల కింద కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తున్నది చేనేత పరిశ్రమ. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70లక్షల మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తోంది, వీరు మగ్గాల మీద నేసిన వస్త్రాలు, దేశం మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో 20% పైగా ఉంటాయి. ప్రపంచ చేనేత వస్త్రాలలో 90% పైగా భారతదేశంలో నేయబడతాయి. నూలు, కాటన్, సిల్క్, పట్టు, ఇతర సహజంగా ఉపలబ్ధమయ్యే నార, పీచులతో అద్భుతమైన వస్త్రాలు తయారు చేస్తారు మన చేనేత కళాకారులు. మన తెలుగు రాష్ట్రాల్లోనే 15కి మించి చేనేత కేంద్రాలు ఉన్నాయి.

### ముఖ్యమైన సమస్యలు

చేనేత పరిశ్రమ సమస్యలు పవర్లూమ్ ఫ్యాక్టరీ ఉత్పత్తి మొదలైన తరువాత చేనేత పరిశ్రమ కుంటుపడింది. అనేక లోటుపాట్ల కారణంగా చేనేత కుటుంబాలకి గిట్టుబాటు ధర లభించట్లేదు. ముడి సరుకు అందుబాటులో లేకపోవడం – దారం, నూలు, చెట్ల పూల రంగులు కొనుగోలు చేయడానికి ఎంతో దూరాలు వెళ్ళాల్సిరావడం. ముడిసరుకు ధరలు పెరుగుదల, కాటన్, సిల్క్, జనప ధరలు పెరగడంబీ ఎరువులు పురుగు మందులు, రసాయనాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు విపరీతంగా పెరిగాయి. చేనేత రంగంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు లేవు. ఎన్నో ప్రాంతాల్లో పరిశ్రమ కనీసావసరాలైన స్థలం, నీళ్ళు, విద్యుత్తు కూడా అందుబాటులో ఉండవు. చేనేత పరిశ్రమ ఉత్పత్తులకు పేటెంట్ లేకపోవడం వల్ల రక్షణ లేదు, అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్లు చేస్తున్నారు. నేతన్నకు, నేతన్నల కుటుంబాలకు భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'శ్రీకారం చుట్టింది.. నేతన్నకు చేయూత నివ్వటం ద్వారా జిలుగు వెలుగుల చీర శిల్పం మళ్ళీ కొత్త సొగసులని సంతరించు కుంటుందని ఆశిద్దాం. –

# విషప్రచారపు కోరల్లో...



చేతిలోని కత్తిని మంచికి వాడవచ్చు, చేయాలనుకుంటే చెడు కూడా చేయవచ్చు. మరి, ప్రపంచాన్ని చేతిలోకి తీసుకొచ్చిన స్మార్ట్‌ఫోన్‌నీ, అందులోని సోషల్ మీడియా వేదికల్నీ ఇప్పుడు మనం దేనికి వాడుతున్నట్టు దాని దుర్వినియోగం, విషప్రచారం తాలూకు విపరిణామాల ఫలితం యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ప్రత్యక్షంగా అనుభవిస్తోంది. అస్తవ్యస్తమైన ఆర్థిక వ్యవస్థ, విభిన్న వర్గాల మధ్య అనుమానాలు సహా ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న బ్రిటన్ సోషల్ మీడియా సాక్షిగా తీవ్రతర మితవాద బృందాల అసత్య ప్రచారం వల్ల అల్లర్లు, దహనాలతో అట్టుడుకుతోంది. మనసును కదిలించే ముగ్గురు పసిపిల్లల పాశవిక హత్య కారణంగా వారం క్రితం మొదలైన ఈ హింసాత్మక నిరసనల్ని అదుపు చేయడానికి పాలనా యంత్రాంగం కిందా మీదా అవుతోంది. చివరకు యూకేలో 'అంతర్యుద్ధం అనివార్యం' అంటూ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ లాంటి వాళ్ళు దుందు డుకు వ్యాఖ్యలు చేస్తుంటే, బ్రిటన్ కొత్త ప్రధాని కీర్ స్టార్మర్ ఖండించాల్సిన పరిస్థితి. ఇటీవలే పగ్గాలు పట్టిన లేబర్ పార్టీ ప్రభుత్వానికి తాజా పరిణామాలు సవాలుగా మారాయి. ఇంగ్లండ్ వాయవ్య ప్రాంతంలోని సౌత్‌పోర్ట్‌లో జూలై 29న ఓ డ్యాన్స్ క్లాస్‌లో ముక్కుపచ్చలారని ముగ్గురు చిన్నారులపై ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేసి చంపిన దారుణ సంఘటన చివరకు దేశమంతటా కార్చిచ్చుకు దారి తీయడం నమ్మశక్యం కాని నిజం. దాడి చేసిన వ్యక్తి వలసదారు, మైనారిటీ మతస్థుడు, గత ఏడాదే ఒక చిన్న పడవలో బ్రిటన్‌లో ప్రవేశించాడు అంటూ అంతర్జాలంలో అసత్యాలు ప్రచారమయ్యాయి. అదే అదనుగా వలసదారులకూ, ముస్లిమ్‌లకూ వ్యతిరేకంగా నిరసనలు చేయాలంటూ తీవ్రతర మితవాద బృందాలు సామాజిక మాధ్యమ వేదికలైన 'ఎక్స్' వగైరాల్లో పిలుపునిచ్చాయి. నిజానికి, పిల్లలపై కత్తి దాడికి పాల్పడింది ముస్లిమ్ వలసదారు కాదనీ, రువాండాకు చెందిన తల్లితండ్రులకు జన్మించిన ఓ 17 ఏళ్ళ క్రైస్తవ టీనేజర్ అనీ అధికారులు గుర్తించారు. ఆ పసిపాపల్ని చంపడమే కాక, గతంలోనూ కనీసం పదిసార్లు ఆ కుర్రాడు హత్యాయత్నాలకు పాల్పడి నట్టు పోలీసులు గుర్తించారు. అరెస్టు కూడా చేశారు. అయితే, నిజం ఇంటి గడప దాటే లోపల అబద్ధం ఊరంతా షికారు చేసింది. హంతకుడి గురించి పుకార్లు, విద్వేష నిరసనల పిలుపులు విస్తృతంగా విషాన్ని విరజిమ్మాయి. సోషల్‌మీడియా లోని వివాదాస్పద ఇన్‌ఫ్లుయెన్సర్ల తప్పుడు కథనాలతో మసీదులు, శరణార్థులకు నీడనిచ్చిన హోటళ్ళే లక్ష్యంగా దాడులు సాగాయి. చివరకు గడచిన దశాబ్ద కాలం పైచిలుకుగా యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ఎన్నడెరుగని స్థాయిలో అల్లర్లు, దహనకాండ, లూటీలకు ఆజ్యం పోశాయి. జూలై 30 నుంచి దేశవ్యాప్తంగా సాగుతున్న ఘర్షణల్లో ఇప్పటికి కనీసం 400 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయినా పరిస్థితులు చక్కబడలేదు. చివరకు లండన్‌లోని భారత హైకమిషన్ సైతం బ్రిటన్‌కు వచ్చే భారత జాతీయులు జాగ్రత్తగా ఉండాలని మంగళవారం సూచనలు జారీ చేయాల్సి వచ్చింది. నైజీరియా, మలేసియా, ఇండొనేషియా సహా పలు దేశాలు అదే పని చేశాయి. ప్రపంచమంతటా సత్వర సమాచార, వ్యాఖ్యా ప్రసారానికి ఉపయోగపడాల్సిన వాట్సప్ మొదలు 'ఎక్స్' దాకా సోషల్ మీడియా వేదికలన్నీ తుంటరుల చేతిలో అదుపు లేని ఆయుధాలుగా మారడం విషాదం. వాటిలోని విద్వేషపూరిత అసత్యాలు, రెచ్చగొట్టే మాటలకు ఎవరు, ఎక్కడ, ఎలా అడ్డుకట్ట వేయగలరో అర్థం కాని పరిస్థితి. బ్రిటన్‌లో సాంకేతిక శాఖ మంత్రి సైతం గూగుల్, ఎక్స్, టిక్‌టాక్, మెటా సంస్థల ప్రతినిధులతో సమావేశమై, అసత్య సమాచారం వ్యాపించకుండా ఆపడంలో ఆ సంస్థల బాధ్యతను మరోసారి నొక్కిచెప్పాల్సి వచ్చింది. అసలు అలాంటి అంశాలను తొలగించే బాధ్యత, భారం ఆ యా సోషల్ మీడియా సంస్థలదేనని బ్రిటన్ సర్కార్ కొంత కాలంగా ఒత్తిడి పెట్టాలని చూస్తోంది. తాజా ఘర్షణలతో ప్రభుత్వం ఆగి, తన వంతుగా తానూ బాధ్యత తీసుకోక తప్పదు. నిజానికి, 'బ్రెగ్జిట్' తర్వాత నుంచి బ్రిటీష సమాజం నిలువునా చీలిపోయింది. ఈ చీలిక లకు మునుపటి కన్జర్వేటివ్ పార్టీ ప్రభుత్వాలు హ్రస్వ దృష్టితో అనుసరించిన విధానాలు తోడయ్యే సరికి పెను ప్రభావం పడింది. అన్నీ కలసి తాజా దాడులుగా విస్ఫోటించాయి. ఈ హింసను అదుపు చేసి, శాంతిభద్రతల్ని పునరుద్ధరించడం స్టార్మర్ సర్కారుకు సవాలే. కానీ, తీవ్రతర మితవాదులు రేపుతున్న విద్వేషం, విదేశీయుల పట్ల వైముఖ్యానికి కళ్ళెం వేయడం అసలు సిసలు ఛాలెంజ్. మొత్తం వచ్చిన ఓట్ల రీత్యా బ్రిటన్ తాజా ఎన్నికల్లో తీవ్రతర మితవాద రాజకీయ పార్టీ 'రిఫార్మ్ యూకే' మూడోస్థానంలో నిలిచింది. అంటే, దేశంలోని రాజకీయ, ఆర్థిక అనిశ్చితుల మధ్య దానికి ఆ మేరకు మద్దతుందన్న మాట. అదే సమయంలో పాలనలో మార్పు కోరిన జనం బ్రిటన్ పునర్నిర్మాణ వాగ్దానం చూసి స్టార్మర్‌కు ఓటేశారు. పాత పాలన సమస్యలకు తోడు ప్రస్తుత పరిస్థితుల్లో వలసలు, మితవాద జనాకర్షక విధానాల లాంటి సంక్లిష్ట అంశాలపై ఆయన ఆచితూచి అడుగేయక తప్పదు. చరిత్రలో వలసరాజ్య పాలనకు పేరొందిన బ్రిటన్‌లో ఇప్పుడు వలసదారులపై రచ్చ రేగడమే వైచిత్రి. పొట్ట చేతబట్టుకొని శరణు కోరి వచ్చినవారినే అన్నిటికీ కారణమని నిందించడం, అకారణ శత్రుత్వం వహించడం బ్రిటన్‌కు శోభనివ్వదు. అసత్య కథనాల పట్ల జనచైతన్యంతో పాటు జనజీవన స్రవంతిలో వలసజీవులు కలిసిపోయే విధానాలకు ప్రభుత్వం ప్రాధాన్యమివ్వడం ముఖ్యం. వాటివల్లే అపోహలు, ప్రతికూలభావాలు పోతాయి. విధ్వంసకారులపై కఠిన చర్యలు తీసు కుంటూనే సరైన నాయకత్వం, సహానుభూతితో వ్యవహరించాలి. మతవైరాలకు తావివ్వక న్యాయం, సమానత్వానికి నిలబడడమే ఇప్పుడు బ్రిటన్ మరింత పటిష్ఠంగా ముందుకు నడవడానికి మార్గం.

# రైల్వేపై నిర్లక్ష్యం



విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో ఆదివారం ఉదయం ఆగి ఉన్న కోర్బా ఎక్స్‌ప్రెస్‌లో అగ్ని కీలలు పుట్టి ఒక ఏ.సి. బోగీ పూర్తిగా, రెండు బోగీలు పాక్షికంగా దగ్ధమయ్యాయి. రైల్వే సిబ్బంది అప్రమత్తం కావడంతో గండం గడిచింది. ప్రమాద సమయంలో రైలులో ఎవరూ లేని కారణంగా ప్రాణనష్టం సంభవించలేదు. జూన్‌లో పశ్చిమ బెంగాల్‌లో కాంచనగంగ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురి కావడంతో పది మంది మృత్యువాత పడగా 60 మంది వరకు క్షతగాత్రులయ్యారు. యుపిలో డిబ్రూగఢ్-చండీగఢ్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురై నలుగురు చనిపోగా 32 మంది గాయపడ్డారు. జంషెడ్‌పూర్ వద్ద హౌరా-ముంబయి ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన యాక్సిడెంట్‌లో ఇద్దరి ప్రాణాలు గాలిలో కలిసిపోగా 20 మంది గాయపడ్డారు. ఇవి కేంద్రంలో మోడీ నేతృత్వంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కొలువుతీరాక జరిగిన కొన్ని రైలు ప్రమాదాలు. ముందటేడాది ఒడిశాలో బహనాకా బజార్ స్టేషన్ వద్ద మూడు రైళ్లు ఢకొని 300 మందిని బలిదీసుకున్న అత్యంత విషాదం స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో జరిగిన అతిపెద్ద రైలు ప్రమాదాల్లో మూడవది.

వరుసగా చోటు చేసుకుంటున్న రైలు ప్రమాదాలను చూస్తుంటే గత పదేళ్లల్లో బిజెపి ప్రభుత్వ వైఫల్యం కళ్లకు కడుతుంది. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ రైల్వే పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి పెద్ద ఉదాహరణ. ఆర్థిక మంత్రి రైల్వే బడ్జెట్ గురించి కనీసం తన బడ్జెట్ ప్రసంగంలో ప్రస్తావించలేదంటే రైల్వేపైనా, ప్రయాణీకులపైనా బిజెపి సర్కారు ఎంత మాత్రం విలువ ఇస్తున్నదో అర్థమవుతుంది. భారత రైల్వే ప్రపంచంలో అతిపెద్ద రైలు నెట్‌వర్క్ కలిగిన వ్యవస్థలలో నాల్గవది. ప్రతి రోజూ 22,500 రైళ్ల ద్వారా 2.40 కోట్ల మందిని గమ్యస్థానాలకు చేరుస్తోంది. అంతేకాకుండా 20.30 కోట్ల టన్నుల సరకును రావాణా చేస్తోంది. రైల్వే ద్వారా ఈ సంవత్సరం రూ.80 వేల కోట్ల ఆదాయం వస్తుందని బడ్జెట్‌లో అంచనా వేశారు. రైల్వే బడ్జెట్ రూ.2.75 లక్షల కోట్లుగా ప్రతిపాదించారు. రైల్వే నుంచి పెద్ద ఎత్తున ఆదాయం ఆర్జిస్తున్న ప్రభుత్వం భద్రతపై కనీస మాత్రం శ్రద్ధ పెట్టట్లేదనడానికి ఏళ్లుపూళ్లు సాగుతున్న ప్రాజెక్టులే నిలువెత్తు సాక్ష్యాలు. రైల్వేతో, దేశాభివృద్ధికి, ప్రజలకు ఉన్న అవినాభావ సంబంధం రీత్యానే గత ప్రభుత్వాలు రైల్వే బడ్జెట్‌ను ప్రత్యేకంగా చూశాయి. మోడీ రాగానే సాధారణ బడ్జెట్‌లో ఒక పద్దు కింద విలీనం చేసి ఆ వ్యవస్థకు ప్రాధాన్యత లేకుండా చేశారు. రైల్వేలో దశాబ్దాల నుంచి పర్మినెంట్ సిబ్బంది నియామకాల్లేవు. రెండు లక్షలకుపైన పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్‌లో ప్రభుత్వమే ప్రకటించింది. తగినంత సిబ్బంది లేకుండా, ఉన్న వారిపై అదనపు భారం వేస్తూ రైల్వేని నడపడం శ్రేయస్కరమేనా? ఇప్పటికీ సిబ్బంది కాపలా లేని 559 లెవెల్ క్రాసింగ్‌లు ఉన్నాయంటే ప్రజల భద్రత గాలిలో పెట్టిన దీపమేనని అర్థమవుతుంది. దేశంలో ఏడాదికి సగటున 54 రైలు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రభుత్వ నివేదికలే చెబుతున్నాయి. ప్రమాదం జరిగిన ప్రతిసారీ మానవ తప్పిదాలుగానో, సాంకేతిక కారణాలుగానో, ఉగ్ర కోణంగానో పేర్కొని ఒకరిద్దరిపై చర్యలు తీసుకొని మమ అనిపించి ప్రభుత్వ వ్యవస్థాగత వైఫల్యాలను కప్పిపెట్టడం రివాజైంది. రైల్వే ప్రక్షాళనకు ఎన్నో అధ్యయనాలు, విచారణ నివేదికలు ఉన్నా ఆ వైపు చూడట్లేదు. రైల్వే భద్రత కోసం ఉన్న డిఆర్ఎఫ్, ఆర్ఎస్ఎఫ్, ఆర్ఆర్ఎస్‌కె నిధులు రావట్లేదని కాగ్ ఎత్తి చూపిందంటే మోడీ ప్రభుత్వానికి ప్రయాణీకుల ప్రాణాలంటే లెక్క లేదని తెలుస్తుంది. మోడీ సర్కారు రైల్వే ప్రైవేటీకరణ దిశగా దూసుకెళుతోంది. ప్రైవేటు రైళ్లకు గ్రీన్ సిగల్ ఇచ్చింది. రైల్వే స్టేషన్లను, డిజిటలైజేషన్‌ను, రైల్వే భూములను, రైలు బోగీల నిర్మాణాలను, అదానీ, అంబానీ, ఇతర కార్పొరేట్లకు అప్పగిస్తోంది. వందే భారత్, బుల్లెట్, మెట్రో ట్రైన్‌ల వంటివి అందులో భాగమే. జనరల్, స్లీపర్ కోచ్‌లను తగ్గించి, ఎ.సి. కోచ్‌లను పెంచి రైళ్లను సామాన్యులకు, పేదలకు దూరం చేస్తోంది. రోగులు, వృద్ధులు తదితర కేటగిరీలకు రాయితీలను ఎత్తేసింది. బెంబేలెత్తిస్తున్న రైలు ప్రమాదాల కట్టడికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ చేపట్టాలి. ప్రజల బతుకులో అంతర్భాగమైన రైల్వే వ్యవస్థను కాపాడుకోడానికి ప్రజలూ కంకణధారులు కావాలి.